ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 01, నవంబర్ 2023 16 పేజీలు






2లో...

# పోటాపోటీగా బాబు జపం

ఖమ్మం, ప్రభాతవార్త

ఎన్నికల వేళ ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు ఖమ్మం అభ్యర్థులు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తాత్కాలిక బెయిల్ వచ్చిన సందర్భంగా టీడీపీ అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు

## ప్రజా ఆశీర్వాద సభకు
# భారీ ఏర్పాట్లు

### రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



2లో...

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త

కనీవిని ఎరుగని ఏర్పాట్లతో బీఆర్ఎస్ అభివృద్ధిని కళ్లకు కట్టేలా ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఇల్లందులో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనడానికి ఇల్లందు నియోజకవర్గానికి వస్తున్న సీఎం కేసీఆర్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల

# ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి



2లో...

- నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపు
- సభకు రానున్న గాయని మధు ప్రియ కళా బృందం

కల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నేడు కల్లూరు మండలంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద ను జయప్రదం చేయండి చేయండని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. ఈ మేరకు సభఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. నేటి ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని, దాదాపు 70 వేల మంది




# భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి బీఎస్పీని గెలిపించండి

**-బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇర్ప రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అయిన ఇర్ప రవికుమార్‌ను గెలిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ ప్రభుత్వం ఏర్పడితే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ భద్రాచలం అభ్యర్థి ఇర్ప రవికుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలంలో మంగళవారం ఆ



పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి ఇర్ప రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ప్రజలు ఆదరించాలని డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ప్రజలకు హామీ ఇచ్చిన ప్రతీ పథకాన్ని అమలు చేస్తారని, నిరుద్యోగులకు 10లక్షల ఉద్యోగ నియామకాలు, భూమి లేని నిరుపేదలకు ఎకరం భూమి, ఉచిత వైద్యం, విద్య, పెన్షన్లు రూ.5వేలకు పెంపు, పేదలకు ఇండ్ల నిర్మాణానికి రూ.6లక్షలు, తదితర పథకాలను బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్‌రావు, జిల్లా శేషవతారం, కనుకుసాగర్, సోడి వీరస్వామి, సోందె వెంకటరాజు, కొప్పుల నారాయణ, వర్సా ప్రసాదరావు, క్రాంతి, నాని, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంపంగి లక్ష్మయ్య

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ నుంచి బత్తుల తిరుమలరావు ఆధ్వర్యంలో సంపంగి లక్ష్మయ్య ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు పసుపులేటి వెంకటేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటనారాయణ, బత్తుల తిరుమలరావు, సంకురాత్రి ప్రసాదు, దండగల రాంబాబు, కుంచపు వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, సిఆర్ రాజు, తమ్మిశెట్టి శివ, సంపంగి లక్ష్మయ్య, బాలకృష్ణ, కొంచెం వెంకటేశ్వర్లు, చల్ల శీను పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల సంబురాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మంగళవారం జైలు నుండి విడుదలైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆనంద మహోత్సవంలో బూర్గంపహాడ్ బస్టాండర్ సెంటర్లలో, యాదవ్ బజార్‌లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబునాయుడుపై మరొకసారి వారి అభిమానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు గొల్ల కోటయ్య, మర్లపాటి వీర్రాజు, సాధన నరసయ్య, బర్ల పెద్దబాబు, దుద్దుకూరి మురళి, దుద్దుకూరి రమేష్, దుద్దుకూరి రామకృష్ణ, సాధన నాగేశ్వరరావు, చిర్రా నాని, చుండ్రు బాలకృష్ణ, చంద్రబాబు, కొమురయ్య, ముత్తుబాబు, చిర్రా నాగేష్, పుల్లారావు, గొల్ల రవి, గోల చిన్న, కట్టబోయిన నాగేశ్వరరావు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంఓలు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని సిఐ నాగరాజు రెడ్డి తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాల తనిఖీ విషయంలో ఎవ్వరికీ మినహాయింపు లేదని, ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. రూ.50వేలకు మించి తీసుకెళ్లే నగదుకు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట టౌన్ ఎస్ఐ పీవీఎన్ రావు, మధు ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చెడువ్యసనాలకు, మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

**-ఎస్ఐ రాజ్‌కుమార్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ పోలీస్ శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా అక్టోబర్ 21(ఫ్లాగ్ డే) నుండి 31 వరకు వారం రోజులు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అమర జవాన్లకు జోహార్లు, నివాళులు అర్పిస్తూ జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి జిల్లా కమిటీ, బూర్గంపహాడ్ పోలీస్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్టేషను హౌస్ ఆఫీసర్ రాజ్ కుమార్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావులు మాట్లాడుతూ.. దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా చెడు వ్యసనాలకు




బానిస కాకుండ ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. మంచి చదువులు చదివి దేశానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ చీన్య, శివప్రసాద్, విద్యార్థులు, ఐటీసీ మిస్సన్ ప్రెట్రీచ్ సెంటర్ హెడ్ నరేశ్ కుమార్, శ్రీనివాస్, వంశీ, జెవివి మండల బాధ్యులు కామేశ్వరరావు, అదనపు ఎస్ఐ నారాయణ, కానిస్టేబుల్స్ స్వామి సతీష్, సరోజినీ నాయుడు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాలు ప్రారంభం

**-జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ, జడ్పీటీసీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ దుమ్ముగూడెం మండలంలోని ఆ పార్టీ ప్రచార రథాలను దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. లక్ష్మీనగరం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రచార రథాలను ప్రారంభించి వారు మాట్లాడుతూ .. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రచార రథం ద్వారా వివరించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నామని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాములు, సోడి తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, జిలకర గంగరాజు, కొత్తూరు సీతారామారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, మహిళ శక్తిని లోకానికి చాటి చెప్పిన వీరవనిత, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం భద్రాచల శాసనసభ్యులు వీరయ్య నివాసంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి భద్రాచల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ మాట్లాడుతూ.. నవంబర్ 30వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతరెల రవికుమార్, సీనియర్ కాంగ్రెసన నాయకులు బత్తుల తిరుపతయ్య, బంధం శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాగం సుధాకర్, శ్యామ్, కొలపుడి వరుణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు వందాల సరిత, ఎస్‌కే.వసీమా, ఎస్‌కే.హాసీనా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా బాబు జపం

(మొదటి పేజీ తరువాయి..)

సైతం ఈ ఆనందంలో పాలుపంచుకొని అబ్బురపరిచాయి.ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నేరుగా జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి సంబరాల్లో పాల్గొనగా, బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ట్యాంక్ బండ్‌పై సంబరాలు నిర్వహించారు. ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా బాబుజపం అందుకోవడంతో ఔరా అనడం టీడీపీ శ్రేణుల వంతయ్యి ంది.

## ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇల్లందులో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ, ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు శివారులోని మోదుగుల గూడెం(బొజ్జాయిగూడెం) సభా స్థలి వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు సుమారు 80వేల మంది ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.

## ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)



ఈ సభకు హాజరు కానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ గాయని మధు ప్రియచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జెట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఎంఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరావు, సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్మి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ చర్చిలో ప్రార్థనలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం రోటరీ నగర్‌లోని గుడ్ షెపర్డ్ చర్చ్ నందు రెవ సత్యపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. వారి వెంట జాన్ కాంతారావు, ప్రవీణ్ కుమార్, క్రిష్టఫర్, ఆనంద్ బాబు, సజ్జన్ పాల్, బి.ప్రసా దరావు, కేజే రావు, బాబురావు, సంజీవ్ రావు, రమేష్ పాల్, సెల్వ రాజ్, రవి కిషన్, స్టీఫెన్ పాల్, కంచర్ల దయాకర్, వేణు, రాజు, జోజి రమేష్, వేణు వర్ధన్, జకర్య నాగుల్ మీరా, ఏళ్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులకు సువిధ, ఫిర్యాదులకు సీ విజిల్ : ఏఎస్పీ పారితోష్ పంకజ్

భద్రాచలం ప్రభాతవార్త:



ఎన్నికల స భలు, సమా వేశాలకు సువిధ యాప్లో దరఖాస్తు చేయాలని, స మస్యలు ఉంటే సీ విజిల్ యా ప్‌లో ఫి ర్యాదు చేయాలని భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తు చేసిన వంద నిమిషాల్లోనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించా లన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పార్టీల నాయకులు సమన్వ యం పాటించాలని ఆయన సూచించారు. భద్రాచలం పట్టణంలో అల్లర్లు చేయడం, అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలకు అడ్డుకో వడం వంటివి చేయరాదు అన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# నేటి తెలంగాణా ఉద్యమకారుల ఆత్మీయ సమావేశానికి తరలిరండి

ఖమ్మం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

తెలంగాణా ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమావేశం బుధవారం ఖమ్మంలోని ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ ఛైర్మన్, బిసి ఎస్‌సి ఎస్టీ మైనార్టిటీ, ప్రజాసంఘాల జిల్లా ఛైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారంసంఘ కార్యాలయంలో ఉద్యమ కారులతో మాట్లాడుతూ పట్టణంలోని 60 డివిజన్ల నుంచి తెలంగాణా ఉద్యమకారులను సమావేశానికి తీసుకొచ్చేందుకు ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు. ప్రతి మండలం, నియోజకవర్గం నుంచి ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బుధవారం కెసిఆర్ ఉమ్మడి జిల్లాలో ప్రచారానికి వస్తున్న దృష్ట్యా ఉద్యమకారుల సమావేశానికి ఆటంకం కల్పించే అవకాశాలు ఉంటాయని, వాటిని ఎదుర్కొని సమావేశానికి రావాలన్నారు. ఉద్యమకారుల సమావేశానికి ఎంతమంది హాజరయ్యారన్న సమాచారం విన్న కెసిఆర్ జిల్లాలో ఉద్యమకారులకు బిఆర్ఎస్ పట్ల వ్యతిరేకత ఉందో తెలియాలన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిన సోనియాగాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి రుణం తీర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ తమ



మేనిఫెస్టోలో తెలంగాణా కారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించిందన్నారు. తాము మొదటి నుంచి కూడా తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, దానికి 10 వేలకోట్ల రూపాయలు కేటాయించి, ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో ఇతర వర్గాలు రిజర్వ్ చేస్తున్నట్లుగా ఉద్యమకారులకు కొన్ని స్థానాలు ఇవ్వాలని, ప్రభుత్వంలో ఉద్యమకారులను భాగస్వామ్యం చేయాలని తాము అనేక సార్లు విన్నవించినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూల వైఖరితో ఉన్న దృష్ట్యా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఉద్యమకారులంతా కాంగ్రెస్‌కు అండగా నిలిచేందుకు ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఒయాసిస్‌లో జరిగే సమావేశానికి ఉద్యమనేత,తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్, సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరావు హాజరవుతారని వారు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ గోపగాని శంకర్‌రావు, అర్వపల్లి విద్యాసాగర్, గుంతేటి వీరభద్రం, భూక్యా రాంబాబు, దొడ్డ శ్రీనివాసరెడ్డి . దాసరి శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, తురాబ్, మేకల రామారావు, బచ్చల పద్మాచారి, కామా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు విస్తృత ప్రచారం

## ప్రజల నుండి భారీ స్పందన

వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6,8,9 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వ్యాపారస్తులను కలుసూనత విస్తృత ప్రచారం చేపట్టారు. 6వ వార్డులో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, 9 సంవత్సరాలు పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలే నిదర్శనమని జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా నాయకులు కాపా మురళీకృష్ణ, కొత్తా వెంకటేశ్వర్‌రావు, విశ్వేశ్వర రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి





ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాయని, గత ప్రభుత్వం ఆసరా పింఛన్‌లు రూ.200లు ఇస్తే ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2వేలు, రూ. 4వేలు అందజేస్తుందన్నారు. రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు అమలు చేస్తూ రైతులకు భరోసా కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రికి దక్కుతుంద న్నారు. ఎన్నికల ప్రణాళికలో బిఆర్ఎస్ ప్రకటిం చిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల మధ్యలో బిఆర్ఎస్ పార్టీపై తిరుగులేని అభిమానం ఉందని, రాబోయే ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ బాధ్యతలు చేపడతారని వారు అన్నారు. వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ కారు గుర్తుపై ఓట్లు వేసి ప్రజలందరూ అఖం డమైన మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి ప్రభాకర్, చింతలపూడి వెంకటేశ్వర్‌రావు, తోటకూర శ్రీకాంత్, మాదినేని దుర్గాప్రసాద్, చెరుకూరి శ్రీనివాసరావు, వజినేపల్లి చక్రవరినత, ఆదూరి ప్రేమ్‌కుమార్, చీలకా కోటయ్య, శివ, నూకల వాసు, అనంత నర్సింహారావు, సక్కుబాయి, పసుపులేటి మోహన్‌రావు, గుజ్జర్లపూడి దేవరాజు, తన్నీరు జ్యోతి, తన్నీరు కిషోర్, వల్లెపు రాము, మిట్టపల్లి సత్యంబాబు, నందిగామ మనోహర్, పుప్పాల అనంతరామయ్య, బొగ్గుల శ్రీనివాసరెడ్డి,

# మధిర అభివృద్ధికి కృషిచేస్తా: లింగాల

మధిర,అక్టోబర్31ప్రభాతవార్త

తనను మీబిడ్డగా ఆశీర్వదించి ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రజలను కోరారు. మంగళవారం మధిరలోని పలువురు ప్రముఖులను వారి ఇండ్లకువెళ్ళి కలిసిన ఆయనకు వారి నుండి ఆత్మీయస్వాగతం లభించింది. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రచారాన్ని విస్తృతం చేసారు. మధిర మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, వార్డుల వారీగా పార్టీ నాయకులతో సమావేశాలను నిర్వహించారు. తెలంగాణ ఏర్పడిన తరువాత మధిర రూపురేఖలను మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించడంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసానని, తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే మీసేవకునిగా



ఆప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమపథకాల వర్తింపులో జిల్లాలో అగ్రభాగాన నిలిచిందన్నారు. మధిరలో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల,పట్టణ బాధ్యులు పలువురు కౌన్సిలర్‌లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

పినపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాధం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రామనాధం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశానికి ఎంతట సేవ చేశారన్నారు. దేశంలో రిజర్వేషన్లు అమలు చేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మరియమ్మకు కొత్తా నివాళులు



వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఉన్న మాటూరుపేటలో నివాసం ఉంటున్న గుత్తికొండ మరియమ్మ మరణించిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు ఆమె పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, శీలం రామకృష్ణారెడ్డి, వెంకటరత్నం, ప్రవీణ్, రవి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధి 39వ వర్ధంతి



వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:

స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధి 39వ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు ఆధ్వర్యంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పొదిల హరినాథ్, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, గొల్లపూడి కృష్ణారావు, బొళ్ళ గంగారావు, వైరా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రాము, మిట్టపల్లి నాగి, వాడపల్లి రామారావు, కోటయ్య, శ్రీను, కొమరనేని కిరణ్, పమ్మి వెంకయ్య, హనుమంతరావు, నడిపి, పమ్మి వెంకటేశ్వర్లు, నరేష్, నర్సింహారావు, షేక్ పందు, జ్యోతిబాసు, కొమ్ము కృష్ణ, మోదుగు తిరుమలేష్, పమ్మి రాముడు, కాంపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## బాబు విడుదల పట్ల సంబరాలు



వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసుకొని పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రింగు రోడ్డు సెంటర్‌లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని విమర్శించారు. చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయడం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుదినద చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కిలారి సురేందర్, మన్నేపల్లి ప్రదీప్, మోతుకూరి వెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకటకృష్ణారావు, జనార్ధన్, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, దాసు, చావా కాంతారావు, బోడేపూడి మురళి, అప్పారావు, నామ ఆనంద్, మన్నే ప్రసాద్, చావా సురేష్ పాల్గొన్నారు.




## గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విఫ్ బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు, పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా బూర్గంపహాడ్ మండల కేంద్రలోని 230 బూత్‌లోని గౌతమీపురం కాలనీ నందు గడపగడపకు బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ డోర్ టూ డోర్ స్టికర్స్ అంటిస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనార్టీ జిల్లా అధ్యక్షులు, ఎన్నికల మండల ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు. కాలనీలోని ఓటర్లతో మాట్లాడుతూ.. కారుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి భూపల్లి నర్సింహారావు, పట్టణ అధ్యక్షులు సోహెల్ పాషా, మండల మైనార్టీ అధ్యక్షులు సాదిక్, నాయకలు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, షోకత్ అలీ, కేసుపాక రామకృష్ణ, నాగరాజు, శ్రీను, కాలనీ బీఆర్ఎస్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలో పలువురు కాంగ్రెసన పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, 6 గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రక్త చరిత్ర

**-ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం పిరికిపంద చర్య**

**-ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



పార్లమెంట్ సభ్యుడు మరియు దుబ్బాక అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు హత్యాయత్నానికి పాల్పడడం కాంగ్రెస్ పార్టీ యొక్క పిరికిపంద చర్యగా పరిగణిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ అంటనే రక్త చరిత్ర అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావులు పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి హత్యాయత్నాలు, దాడులు జరిగేవి కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇటువంటి దాడి జరగడం ఇదే మొదటి సారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దాడిని ఖండించకపోగా కాంగ్రెస్ పార్టీ మసి పూసి మారేడు కాయ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే హత్యారాజకీయాలు అని, రక్త చరిత్ర పార్టీ అని, సుమారు 400ల మంది ప్రాణాలు బలికొన్న ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు అయినటువంటి ఈటెల రాజేందర్ కూడా నిరాశ స్పృహలతో సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఒకప్పుడు రాజకీయ నాయకుల భాష సైతాంతికంగా విధానపరంగా మాట్లాడుతుండేవారని, కానీ ఇప్పుడు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ప్రజలు అసహ్యించుకునే విధంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండించాలని, ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తిని, వారి వెనకున్న పెద్దలను కూడా చట్టపరంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల బాధ ప్రభుత్వానికి పట్టదా ..?

**-పంటలు ఎండి ఆర్థిక ఇబ్బందుల్లో రైతులు.. వ్యకాస**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని, వారి బాదలు ప్రభుత్వానికి పట్టదా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో వ్యకాస ఆధ్వర్యంలో ఎండిపోయిన పత్తిచేనును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో పత్తి, వరి చేను వర్షాలు లేక ఎండిపోతున్నాయని, పంట పొలాలకు పెట్టుబడి పెట్టి రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాల్లో మునిగిపోయారని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో తాలిపేరు ప్రధాన కాలువ ద్వారా నీళ్ల అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, ,ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య పనిచేసిన కాలంలో రైతులకు సక్రమంగా తాలిపేరు ద్వారా నీళ్ల అందించేందుకు చర్యలు చేపట్టారని ప్రస్తుతం రైతుల బాద అధికారులు గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులందరూ రోడ్డు ఎక్కే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామర్ల సోమరాజు, పడిదల కృష్ణంరాజు, వల్లెపోగు సురేష్, తాళ్ళ వెంకటేష్, రాంబాబు, శ్రీకాంత్, తదితర రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు హామీలపై ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తుందని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై లక్ష్మీనగరం గ్రామంలోని బోయవీధిలో మంగళవారం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను హామీలతో మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, మహిళా నాయకురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల తాయిలాలకు కార్మిక వర్గం మోసపోవద్దు

**-ఆకోజు సునీల్ కుమార్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




భద్రాచలం పట్టణ ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు బత్తుల నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కార్మిక వర్గ దృక్పథం ఉన్న రాజకీయ పార్టీలకే కార్మిక వర్గం మద్దతు పలకాలని, నిరంతరం కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీలకు భద్రాచలం నియోజకవర్గంలో కార్మిక వర్గం మద్దతు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా బూర్జువా వర్గాలు కార్మిక వర్గాన్ని మభ్య పెట్టినందుకు ఎన్నికల తాయిలాలు పట్టుకొని వస్తున్నారని, వాటిని నమ్మి కార్మిక వర్గం మోసపోవద్దని అన్నారు. ఏఐటీయూసీ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) మద్దతు తెలిపే రాజకీయ పార్టీలకే భద్రాచలం నియోజకవర్గంలో పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ రాయల రాములు, పట్టణ కన్వీనర్ లంకపల్లి విశ్వనాథ్, చాడ శోభన్‌బాబు, గుంజ చెన్నకేశవ, వింజం నాగసాయి, జక్కం గోపి, చిట్టిమల్ల అనిల్, బైరు వరలక్ష్మి, గాడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి నూతన పట్టు వస్త్రములతో పూలమాలలతో అలంకరించి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ అంగరంగవైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

ఎర్రుపాలెం,అక్టోబర్ 31, ప్రభాతవార్త :
ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీట కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ అద్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ మన దేశానికి 3వ ప్రధానమంత్రి, మన దేశానికి 4సార్లు మొత్తం 16సంవత్సరాలు ప్రధానమంత్రిగా వ్యవహరించారని, పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు భూములు, ఇండ్లు పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరాగాంధీ కే దక్కుతుందన్నారు. భారతదేశ



చరిత్రలో హత్యకు గురైన మొట్టమొదటి భారత ప్రధానమంత్రి కూడా ఇందిరాగాంధీనే అన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఘనత ఇందిరాగాందీ కుటుంబానికి దక్కుతుందని, దేశ ప్రజలకు జందిరాగాంఒధీ చేసినటువంటి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పిసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, మీడియా ఇన్‌చార్జీ మల్లెల లక్ష్మణరావు, సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరాఇవు, అనుమోలు వెంకటకృష్ణారావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్‌బాబు, కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, టౌన్ ప్రెసిడెంట్ ఎస్‌కె ఇస్మాయిల్, బీసీ సెల్ పాండు రంగారావు, కిషన్, కేత్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మహిళ నాయకురాలు శీలం ఉమా, వేజల్ల సాయి, యూత్ నాయకుడు సూరంశెట్టి రాజేష్‌గాంధీ పథం అధ్యక్షులు రావూరి నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు జానీ భాషా, బొర్రా నారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణవత్ శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు, వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో 90 శాతం పూర్తియిన ఆరు గ్యారంటీల ప్రచారం

బోనకల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వందరోజుల్లోనే అమలు చేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కను నియోజకవర్గ ప్రజలు గత మూడు పర్యాయాలు ఆదరించి, భారీ మెజార్టీని అందించారన్నారు. అలాగే మళ్లీ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే దమ్మున్న నాయకుడు భట్టి విక్రమార్కను నాలుగోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే గ్రామాల్లో ఆయా గ్రామశాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రచార శైలిని క్లస్టర్ ఇంఛార్జీలతో సమీక్షించారు. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గ్రామాల్లో 90 శాతం మేర ప్రజలకు నాయకులు వివరిస్తూ పథకాల యొక్క అవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. మధిర నియోజక వర్గం రూపురేఖలు మార్చడంలో భట్టి కృషి ఎంతో ఉందన్నారు. రానున్న రోజుల్లో మధిర నియోజకవర్గం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండబోతుం దన్నారు. అందుకు ప్రతి కార్యకర్త కంకణం కట్టుకుని పార్టీ కోసం పని చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్లు మోదుగు సుధీర్ బాబు, కర్నాటి రామకోటేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, శాస్త్రి, కందులపాపారావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్, పలు పార్టీల నుంచి బిఆర్‌ఎస్‌లో చేరిక

ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా : లింగాల
బోనకల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన పది కుటుంబాలు బోనకల్ గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు సమక్షంలో మంగళవారం బిఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా లింగాల కమలరాజు మాట్లాడుతూ కేసిఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మధిర నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఇతర పార్టీల నుంచి బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బోనకల్



గ్రామ గిరిజన కాలనీకి చెందిన యువకులు బిఆర్‌ఎస్‌లోకి రావడం చాలా సంతోషమని పార్టీలోకి చేరుతున్న ప్రతి కార్యకర్తకు బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సారి మధిరలో గెలవబోయేది కేసిఆర్ బిఆర్‌ఎస్ పార్టీయేనని అన్నారు. రాబోయే రోజుల్లో మధిర అభివృద్ధి అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు.

**పార్టీలో చేరిన వారిలో..**

బోనకల్ పంచాయతీ వార్డు సభ్యుడు బానోతు పార్వతి మురళీ, అంబోతు సైదా, బాదావత్ రమేష్, బాదావత్ నాగేశ్వరరావు, జరపల భాస్కర్, బోడ అంజనేయులు, బోడ శ్రీనివాస్, మరికొంతమంది చేరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ, ఆ పార్టీ నాయకులు గుగులోత్ శ్రీను, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం అభివృద్ధి

## -మధిరలో కాంగ్రెస్ ప్రచారంలో 'నందిని'

మధిర,అక్టోబం31ప్రభాతవార్త
రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని మధిర సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని అన్నారు. మంగళవారం మధిరలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఉన్న భట్టివిక్రమార్క తరుపున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. మధిర పట్టణంలోని 9.10 వార్డుల్లో నందినీవిక్రమార్క, ప్రముఖులను, విద్యావేత్తలను, రాజకీయనాయకుల



ను కలిసి ఆరు గ్యారెంటీలతో కూడిన పత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా భట్టివిక్రమార్క అండగా నిలిచి ఓటువేయాలని కోరారు. మధిర ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో రాష్ట్ర ఏర్పాటు చేసిన పార్టీ ఎమ్మెల్యేగా సిఎల్‌పి నాయకునిగా ప్రజాసమస్యలు సంక్షేమ అభివృద్ధిపథకాలపై రాజీలేని విధంగా ప్రభుత్వాన్ని శాసనసభలో నిలదీసి పేద, బడుగు బలహీన వర్గాల పక్షాన భట్టివిక్రమార్క నిలిచారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా, ప్రజలను మభ్యపెడుతూ మరోసారి అధికారం లోకి రావాలన్న ఆలోచన చేస్తున్నదని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. దేశానికి రాష్ట్రానికి దిశానిర్ధేశనం చేసిన కాంగ్రెస్‌పార్టీ ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చేందుకు ప్రజల ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు. భట్టివిక్రమార్క గెలుపుతో మధిర ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు. కార్యక్రమాలలో పార్టీ ముఖ్య నాయకులు, సూరంశెట్టికిశోర్, రమణ, మొండితోకస ుధాకర్, నాగార్జున, కోనధనికుమార్, పారుపల్లివిజ య్, తూమాటినవీన్, పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టేషనరీ కిట్లు అందజేత



ఎర్రుపాలెం,అక్టోబర్ 31, ప్రభాతవార్త :
మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాద్యాయులు యరమల నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందడంతో గురువారం దశదినకర్మ, సంస్మరణ సభ జరగనుండడంతో వారి కుటుంబ సభ్యులు నూతన సాంప్రదాయానికి తెరతీస్తూ నాయన జ్ఞాపకార్థం మంగళవారం మండలంలోని 43ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలు, స్వగ్రామాలు మీనవోలు,భీమవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మొత్తం 1753మందికి రూ. 2,20,000లువిలువ చేసే స్టేషనరీ, నోట్ పుస్తకాల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వై ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమల్‌రాజుని భారీ మెజార్టీతో గెలిపించాలి



ఎర్రుపాలెం,అక్టోబర్ 31, ప్రభాతవార్త :
ఎర్రుపాలెం పట్టణంలో షాప్ షాప్‌కు బీఆర్ఎస్ పార్టీ అబ్యర్థి లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజుని భారి మెజార్టీతో గెలిపించాలని మంగళవారం ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, స్దానిక సర్పంచ్ అప్పారావు, స్దానిక ఎంపీటీసీ మస్తాన్‌వలి, ఎంపీటీసీ బాబుషా, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం రాము, కార్యదర్శి హుస్సైన్, వైస్ ఎంపీపీ రామకోటయ్య, సొసైటీ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, రైతు మండల సమితి కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అద్యక్షురాలు పులి శిరీష, మహిళా కార్యదర్శి సరోజిని, ఎస్సీ మైనార్టీ అధ్యక్షులు ఇనపనూరు భాస్కర్, బాజీ, ఇనగాలి ఎంపీటీసీ నర్సయ్య, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, గుర్రాల పుల్లారెడ్డి, సర్పంచ్ రాజు, యువజన కార్య అద్యక్షులు కొండేపటి సాంబశివరావు, శీలం చిన్న వెంకటేశ్వరరావు, గొల్లపూడి5 యాకోబు, చిరంజీవి, దేవరకొండ రవి, చిన్నబాబు, కత్తి రవి, శ్రీను, కృష్ణ, ప్రకాష్, స్టాలిన్, రాము, ఎర్రోజు సురేష్, మదాల వెంకటేశ్వరరావు, బాలరాజు, బాలాజీ, నాగరాజు, మాణిక్యరావు, ప్రభాకర్, నాగిరెడ్డి, వెంకయ్య, చిన్న వెంకయ్య, భయం శ్రీను, అరగలు శ్రీను, దానయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ వర్ధంతివేడుకలు

మధిర,అక్టోబర్31ప్రభాతవార్త
మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి వర్ధంతిని మంగళవారం మధిర మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో నిర్వహించారు. సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి నందినివిక్రమార్క హాజరై నాయకులతో కలిసి ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 16ఏళ్ళపాటు దేశానికి ప్రధానిగా సేవలందించి పేదబడుగుబలహీనమైనార్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ఎన్నో మార్గదర్శకమైన పథకాలను అమలుచేసిన ఘనత ఇందిరమ్మద న్నారు. ఈకార్యక్రమంలో సూరంశెట్టికిశోర్, రమణగుప్త, చావావేణు, టివిరెడ్డి, బాలరాజు, తలుపులవెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల మధ్యలో ఉంటే వారే గుర్తుంచుకుంటారు

**- 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రజా పోరాటాలు చేశాం**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఎదురైనా నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారని బీఎస్పీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. పాల్వంచ మండలంలోని భిక్కుతండా, సోములగూడెం, జగన్నాథపురం, రంగాపురం గ్రామాల్లో బీఎస్పీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజా జీవితంలో ఉంటూ ఎన్నో అలుపెరుగని పోరాటాలు ప్రజాపక్షంలో నిలిచి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా అనుక్షణం ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండబెట్టడం జరిగిందని, పాల్వంచ మండలంలో చాలా గ్రామాల్లో కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వైఫలనయం అని, అభివృద్ధి చేయాలన్న చిత్తశుదినద ఉంటే గ్రామాల రూపురేఖలు మారుతాయని అన్నారు. కేవలం అభివృద్ధి ముసుగులో అందినకాడికి దోచుకోవాలనే అత్యాశ వల్లే పరిస్థితి ఇలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటబోయిన వసుంధర, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, కేతిని కుమారి, కోలా మల్లిక, యర్రంశెట్టి రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల మహాగర్జన సభను జయప్రదం చేయండి

*పాల్వంచ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

విశ్వబ్రాహ్మణుల మహాగర్జన సభ ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ ఉప్పల్‌లో జరగనుందని, విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మా ప్రాణత్యాగాలతో గద్దె ఎక్కిన కేసీఆర్ మమ్మల్ని విస్మరించారని, మమ్మలను గుర్తించిన పార్టీకే మద్దతు ఉంటుందని అన్నారు. త్యాగాలు విశ్వబ్రాహ్మణులు చేస్తే భోగాలు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవిస్తోందని అన్నారు. 33 జిల్లాల్లో సుమారు 30 లక్షల మంది ఓటర్లు ఉన్నామని, రానున్న ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి తమకు తగు ప్రాధాన్యం కల్పించిన పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, మొగులోజు సీతారామాచారీ, సిరికొండ స్వరూప, విజయలక్ష్మి, మోత్కూరి రవి, తిరుమలాచారీ, రామాచారీ, రవికాంత్, సత్యనారాయణలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మైనర్ బాలుడు మృతి

**- గతంలోనే తల్లిదండ్రులు మృతి**

**- అనాథగా మిగిలిన అమ్మాయి**

*చంద్రుగొండ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ బాలికుంట గ్రామానికి చెందిన బోడ నందు (16) మైనర్ బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... బాలికుంట గ్రామానికి చెందిన బోడా భద్రు, బోడా లక్ష్మి దంపతులకు కుమారుడు బోడా నందు, బోడా లావణ్య ఇద్దరు పిల్లలు. అల్లారు ముద్దుగా పిల్లలతో సంతోషంగా జీవిస్తున్న కుటుంబంలో విధి ఆడిన నాటకంలో గత 12 సంవత్సరాల క్రితం భద్రు విషజ్వరంతో మృతి చెందగా, 2020న గుబ్బగుర్తి గ్రామానికి వాహనంలో పెళ్లికి వెళ్తున్న క్రమంలో వాహనం బోల్తా పడిన ఘటనలో బోడా లక్ష్మి మృతి చెందింది. అప్పటికే తండ్రిని, తల్లిని కోల్పోయిన నందును, చెల్లి లావణ్యను అదే గ్రామంలోని మేనత్త భూక్యా సరోజ సంరక్షణలో ఉంటూ వారి బాగోలు చూసుకుంటూ నందు తొమ్మిదో తరగతి వరకు చదివి బడి మాపేయగా లావణ్య చంద్రుగొండ ఎస్టీ హాస్టల్‌లో చదువు కుంటుంది. ఈ క్రమంలో నందు మంగళవారం బాలికుంట గ్రామానికి చెందిన తన మిత్రుడుతో మిర్చి తోటకు నీళ్ల కట్టేందుకు వెళ్లిన నందు బైక్‌పై మద్దుకూరు నుంచి బాలికుంట గ్రామాల మధ్యలో ఉన్న రోడునడ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడటంతో నందుకి తలకు బలమైన గాయం తగలడంతో అటుగా వెళ్లిన వారు చూసి హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే నందు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులకు సమాచారం తెలపడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చులో భద్రపర్చారు. ఇదిలా ఉండగా భద్రు కుటుంబంలో వరుస మరణాలతో వివిధ



కారణాలతో తండ్రి భద్రు, తల్లి లక్ష్మి, అన్న నందు మృతి చెందడంతో అనాథగా లావణ్య మిగిలింది. లావణ్యను చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టారు. అన్న, వదినల మృతి చెందిన తర్వాత చిన్నప్పటి నుంచి సాదిన మేనత్త భూక్యా సరోజ మేనల్లుడు నందు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. నా మేనల్లుడు నందును మృతికి కారణం నందు స్నేహితులపై అనుమానం ఉన్నట్లు వ్యక్తం చేశారు. ఇదే విషయం స్థానిక ఎస్సై మాచినేని రవిని వివరణ కోరగా బైక్‌పై నుంచి పడి నందు అనే బాలుడు మృతి చెందిన సమాచారం రావడంతో మృతదేహాన్ని కొత్తగూడెం మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాచినేని రవి తెలిపారు.

## దివ్యాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన టీచర్లను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

*పాల్వంచ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



దివ్యాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన టీచర్లను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వారు విన్నవించారు. జిల్లా అధ్యక్షుడు బి.రాజు మాట్లాడుతూ... అంగవైకల్యం కల వారిని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, ఫీడింగ్ మదర్స్‌కు రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న వయోవృద్ధులకు కేటాయించిన ఎలక్షన్ విధులను వారి శారీరక అనారోగ్యం దృష్ట్యా నిర్వహించేందుకు సాధ్యపడవదని, కాళ్లు, చేతులు లేని వారికి, కంటి చూపు సరిగా లేని వారికి, డయాలసిస్ పేషెంట్లకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. హరిలాల్ నాయక్, సరియా పాల్గొన్నారు.

## ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



ఓటర్లు ఎటువంటి భయాందోళనలకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎస్సై నరేందర్, పాల్వంచ రూరల్ ఎస్సై జంపాల కార్తీక్‌లు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, సీఐ వినయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పాల్వంచ రూరల్ పోలీసులు కేంద్ర బలగాలతో పాండురంగాపురం, ఇల్లెందులపాడు తండా, పాత సూరారం గ్రామాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు.

## నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం

*పాల్వంచ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణంలోని కేఎస్‌పీ రోడ్‌లో ఉన్న శ్రీగాయత్రి హోమియో ఆస్పత్రిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఉప్పలయ్య తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో పాటు తరుణ వ్యాధులకు సంబంధించి చూడటం జరుగుతుందని, చికిత్సతతో పాటు మందులు అందిస్తామని, పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్‌కి వినతి**

**-పీడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలురు హాస్టల్స్ వార్డెన్ శ్రీధర్ విద్యార్థికి హాస్టల్స్ లో జాయిన్ చేసుకుంటానని విద్యార్థి తల్లీ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. ఎస్సి హాస్టల్ అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థి తల్లిని వార్డెన్ శ్రీధర్ రూమ్‌లోకి పిలిచి, తాను చెప్పినట్లు వింటే మీ బాబుకు సీటు ఇస్తానని మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడని, వెంటనే ఆ మహిళ కేకలు వేయడంతో ఆ వార్డెన్ పారిపోయాడని, కావున తక్షణమే జిల్లా అధికారులు వార్డెన్ శ్రీధర్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఆ మహిళ కుటుంబీలకు సమాచారం ఇవ్వగా వార్డెన్ హాస్టల్ నుంచి పారి పోయి, పెద్దలతో రాజీ చేసే ప్రయత్నం చేశారని, దీనిపై సోషల్ వెల్ఫేర్ డీడీ సత్యనారాయణను వివరణ కోరగా ఘటనపై ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీలత విచారణ చేసినట్లు చెప్పారు. రిపోర్టర్‌ను కలెక్టర్ గౌతమ్‌కి సమర్పించనున్నట్లు తెలిపారు. కానీ వార్డెన్ మద్యం తాగి ఉన్నట్లు సమాచారం అని, గతంలో కూడా సదు వార్డెన్‌పై విద్యార్థులను కొట్టడం, విద్యార్థి తల్లిదండ్రులతో అసభ్యంగా ప్రవర్తించడం అనేక ఆరోపణలతో సస్పెండ్ కూడా అయ్యారని, కానీ మరల ఇలాంటి ఆరోపణలు వస్తున్న కూడా ఎస్సి డిడి సత్యనారాయణ, అధికారులు స్పందించకుండా విషయాలను పక్కదారి పాటిస్తున్నారని, కావున తక్షణమే వార్డెన్ శ్రీధర్‌పై విచారణ చేసి, వారిపై చర్యలు చేపట్టాలని వారు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు కరుణ్, శ్రీకాంత్, ప్రవీధ్వి, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఏక్తాదివస్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను కొత్తగూడెం పురపాలక సంఘం కార్యాలయంలో ఏక్తాదివస్‌ను నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి కమిషనర్ రఘు పాల్గొని నివాళులర్పించారు. పటేల్ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి ఆయన గట్టి కృషి చేయడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి సన్మానం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్‌లో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా పనిచేరస్తున్న ఎలక్ట్రీషియన్ పొదిల శ్రీనివాసరావు పదవీ విరమణ పొందిన సందర్భంగా వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ పాల్గొని శాలువ కప్పి సన్మానించారు. శీనన్న ఎలక్ట్రిక్ మోటార్స్ వైన్డింగ్, అన్వైండింగ్‌లో మంచి నైపుణ్యత కలిగిన వ్యక్తి అని, రిటైర్డు అవుతున్న సందర్భంగా వర్కుషాప్ ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గౌస్, శనిగరపు శంకర్, రాజేశ్వరరావు, కేశవరెడ్డి, తిరుపతి, సకినాల సమ్మయ్య, మల్లికార్జున్, ఈశ్వరరావు, బాబుదీన్, శ్రీమన్నారాయణ, పీఆర్‌సీరెడ్డి, కేవీ రెడ్డి, జయరాజ్, కేవీ రావు, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.



కారోనపరేట్ సివిల్ అధికారులను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా గుత్తుల సత్యనారాయణ, ఎర్రగాని కృష్ణయ్యలు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల క్రితం పెరిగిన డీఏ బాపతు ఏరియర్స్ డబ్బులను కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్ల ద్వారా, సింగరేణికంపెనీ డైరెక్టుగా చెల్లించాల్సి ఉందని, వాటిని కొందరికి చెల్లించి ఇంకా అనేక మందికి చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, కిరణ్, అజయ్, పెద్దబాబు, సూర్య, సైదుబాబు, నీలకంఠం శంకర్, నవీన్‌లు పాల్గొన్నారు.

## 4న జరిగే జనరల్ బాడీ సమావేశంపై చర్చ

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

స్థానిక రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నవంబర్ 4వ తేదీన జరిగే జనరల్‌బాడీ సమావేశంపై చర్చించారు. యూనియన్ అభివృద్ధి చేసే క్రమంలో కార్యకర్తలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. సీఎం కేసీఆర్ వస్తున్నందున యూనియన్ నాయకులు, కార్యకర్తలు ముందుండి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వనమా వెంకటేశ్వరరావును, సత్తుపల్లి నుంచి పోటీ చేస్తున్న సండ్ర వెంకట వీరయ్యలను గెలిపించుకోవడం యూనియన్ నాయకులుగా, కార్యకర్తలుగా మనందరిపై బాధ్యత ఉందని అన్నారు. ఈ సమావేశంలో కూసన వీరభద్రం, శనిగరపు శంకర్, కుమార్, గౌస్, నాగరాజు, నటరాజు, చిలుక రాజయ్య, సందిలి శ్రీనివాస్, భీముడు, విప్లవరెడ్డిలు పాల్గొన్నారు.

## వచ్చేనెల 4న జరిగే జనరల్ బాడీ సమావేశంపై చర్చ

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



స్థానిక రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నవంబర్ 4వ తేదీన జరిగే జనరల్‌బాడీ సమావేశంపై చర్చించారు. యూనియన్ అభివృద్ధి చేసే క్రమంలో కార్యకర్తలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. సీఎం కేసీఆర్ వస్తున్నందున యూనియన్ నాయకులు, కార్యకర్తలు ముందుండి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వనమా వెంకటేశ్వరరావును, సత్తుపల్లి నుంచి పోటీ చేస్తున్న సండ్ర వెంకట వీరయ్యలను గెలిపించుకోవడం యూనియన్ నాయకులుగా, కార్యకర్తలుగా మనందరిపై బాధ్యత ఉందని అన్నారు. ఈ సమావేశంలో కూసన వీరభద్రం, శనిగరపు శంకర్, కుమార్, గౌస్, నాగరాజు, నటరాజు, చిలుక రాజయ్య, సందిలి శ్రీనివాస్, భీముడు, విప్లవరెడ్డిలు పాల్గొన్నారు.

## చాతకొండ బెటాలియన్‌లో ఏక్తా దివస్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



చాతకొండ 6వ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమాండెంట్‌లు బి. సీతారాం, వీరన్న, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



శాసనసభ ఎన్నికల నేపధ్యంలో లక్ష్మీదేవిపల్లి మండల పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. బంగారుచెలక, మైలారం చుట్టుపక్కల గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ చేసి ఎవరు అధైర్య పడొద్దని, ధైర్యంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పెద్దన్నకుమార్, సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ సందీప్, ఎస్సైలు సంతోష్, రాజమౌళి పాల్గొన్నారు.






## పాలిటెక్నిక్ కాలేజీలో ఏక్తాదివస్

*చుంచుపల్లి, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పీవో మాంకాల నరేందర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివస్‌ను నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, సిబ్బంది పాల్గొని సర్దార్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. వలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మారుమూల గ్రామం నుంచి రాష్ట్రస్థాయి నాయకుడిగా నాగుల్‌మీరా

*జూలూరుపాడు, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



విద్యార్థి సంఘ నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి భద్రాద్రి కొత్తగూడెం అఖిలభారత యువజన సమాఖనయ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న షేక్ నాగుల్‌మీరా ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రెండవ తెలంగాణ రాష్ట్ర మహాసభల వేదికగా ఈ ఎంపిక జరిగింది. తన మీదనమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గం బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కార్యాలయంలో బీ బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రిగా పనిచేశారని అన్నారు. మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కలిపాక సత్యనారాయణ, గంటి రాంచందర్, మొద్దు శ్రీను పాల్గొన్నారు.



# ఓటింగ్‌శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**



కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 31 – ప్రభాతవార్త: ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటరు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై రెవెన్యూ, డీఆర్డీవో, విద్యా, పంచాయతీ, ఇంటర్మీడియట్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో 166 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించామని, ఆ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత కార్యక్రమాలు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీపీఆర్వోను ఆదేశించారు. మెప్మా, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పరిశ్రమల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్డీవో మధుసూదన్ రాజు, స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు, పంచాయతీ అధికారి రమాకాంత్, డీఈవో వెంకటేశ్వర చారీ, డీఐవో సులోచనారాణి, యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, డీపీఆర్వో శ్రీనివాస్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో రాష్ట్రంలోని 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో గంట ముందే పోలింగ్ ముగుస్తుందని ఎన్నికల సంఘం ప్రకటించిందని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ నేపద్యంలో జిల్లాలోని పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.

పోలింగ్ సమయంపై నియోజకవర్గాల్లో అవగాహన కల్పనకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేసినట్లు చెప్పారు. సమయపాలనపై ప్రజలకు అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెంచే విధంగా గ్రామ, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు.



## కలెక్టరేట్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 31 – ప్రభాతవార్త: స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వక్షించిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలోని విలీనం చేసిన ఘనత అతనికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ మధుసూధన్ రాజు, డీపీవంఓ రమాకాంత్, డీఎం సివిల్ సప్లై త్రినాథ్‌బాబు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారీ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, డీఎస్‌వో రుక్మిణి దేవి పాల్గొన్నారు.



## జెడ్పీ కార్యాలయంలో ఏక్తాదివస్

కొత్తగూడెం, అక్టోబర్ 31 – ప్రభాతవార్త: జెడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో విద్యాలత పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కార్యాలయం సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**-పూలమాల వేసి నివాళులు అర్పించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



స్వతంత్రం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఐటీడీఏ సమావేశం హాలులో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలో విలీనం చేసిన ఘనత అతనికి దక్కుతుందని చెప్పారు.అనంతరం అధికారులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మనమ్మ, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, ఏవో భీమ్, ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి డివిజనల్ మేనేజర్ విజయకుమార్ పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ హత్యా రాజకీయాలు



**-ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు**

**-ప్రజా ఆదరణ చూసి తట్టుకోలేక కత్తులు, కటార్లతో దాడులు**

**-కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఖండించిన ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 ః ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు హత్య రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యవాదులంతా పార్టీలకు అతీతంగా దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ముక్తకంఠంతో ఖండించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచే సత్తా లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు హత్య రాజకీయాలకు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజాక్షేత్రంలో చేసిన అభివృద్దిని నిరూపించుకుని పోరాటం చేయాలి తప్ప హత్యయత్నాలకు పాల్పడటం దారుణమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ప్రచారం కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ప్రజల చేతుల్లో గెలవడం చేతగాక కాంగ్రెస్ నాయకులు దొడ్డి దారిన దాడులకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ఈ దాడులను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఇటువంటి దాడులు కరెక్టు కాదని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా లేక ఈ విధమైన దాడులకు పాల్పడటం దారుణమన్నారు. ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రశ్నిస్తే కత్తులు, కటార్లతో దాడులు చేస్తున్నారని అభ్యర్థులకు పోలీసులు రక్షణ కల్పించాలన్నారు. దొంగలు, టూరిస్టులు వచ్చి అభ్యర్థులను చంపాలని చూస్తున్నారని, హత్య రాజకీయాలకు ఒడిగడుతున్నారని ఇంతకంటే దారుణమైన పరిస్థితి లేదన్నారు. తెలంగాణకు సీఎం కేసీఆరే శ్రీరామరక్ష అన్నారు. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తున్నామని, ప్రజలు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్దిని చూసి అన్ని రకాలుగా ఆదరిస్తున్నారని, సీఎం పర్యటనలకు, ప్రజా ఆశీర్వాద సభలకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు, బొలిశెట్టి నవీన్, ఆవుల నర్సింహారావులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**-పోలింగ్ రోజు ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన సరి చేసుకోవాలి**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 ః



ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గం–110(ఎస్టీ) ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవోల శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. పోలింగ్ రోజు ఎటువంటి సాంకేతిక సమస్య తలెత్తిన పోలింగ్ సిబ్బంది వాటిని సరిచూసుకుని పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేకంగా రెండు రోజుల పాటు 500 మంది పోలింగ్ సిబ్బందికి పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈవీఎం, వీవీ పాట్‌ల వినియోగంపై కూడా భౌతిక శిక్షణ ఇవ్వడం జరిగిందని, అన్ని యంత్రాలపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

## సింగరేణిలో జాతీయ ఐక్యతా దినోత్సవం

కొత్తగూడెం, అక్టోబర్ 31 – ప్రభాతవార్త:



భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లనే సమగ్ర భారతదేశం అవతరించిందని సింగరేణి డైరెక్టర్‌లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారతదేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో సర్వార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. సింగరేణి ప్రధానకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు జీఎంలు, అధికారులు, ఉద్యోగులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో శ్రీనివాసరావు, జీఎంలు జక్కం రమేష్, బసవయ్య, కార్పోరేట్‌లోని వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.

# ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది




## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

## ఓటు హక్కు వినియోగం పై వినూత్న కార్యక్రమం

**ఖమ్మం,అక్టోబర్ 31, ప్రభాతవార్త ః**

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు తప్పక వినియోగించుకొనేలా అవగాహనకు మంగళ వారం నూతన కలెక్టరేట్ లో వినూత్నంగా ప్రభుత్వ సిబ్బందికి నవంబర్ 30న ఓటు వేయాలని ప్రత్యేకంగా రూపొందించిన బ్యాడ్జీలు, ప్రభుత్వ వాహనాలకు స్టిక్కర్లు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే, పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని, 70 శాతం పోలింగ్ పట్టణంతో జరిగిందని, పోలింగ్ శాతం పట్టణ ప్రాంతాలోలన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా పట్టణ



ప్రాంతాల్లో వున్నారు కావున వారికి పోలింగ్ తేదీతో ఓటు వేయాలని స్ఫూర్తి కలిగేలా వుంటుం దని, దానిని చూసి ప్రజాల్లోనూ చైతన్యం వస్తుందనే ఆలోచనతో బ్యాడ్జీలు, స్టిక్కర్లు తయారుచేయించి, ఉద్యోగులందరికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు అందరూ పోలింగ్ తేది నవంబర్ 30 వరకు ఇట్టి బ్యాడ్జీలు ధరించాలని, తమ వాహనాలపై స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ద్విచక్రవా హనాలకు స్టిక్కర్లు అంజేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవ త్సరాలు నిండిన పౌరులందరికి ఓటు హక్కు కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియో గించుకోవా లన్నారు ప్రజాస్వామ్మ బలోపేతం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమ ంలో అదనపు కలెక్టర్ డి. మధసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా కోశధికారి వి. సత్యనారాయణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి..

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె శ్రీరామ్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్లు డా'॥ సరిత, డా॥ సదానందం, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి కిరణ్‌కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరిటెండెంట్ డా॥ ఎల్ కిరణ్‌కుమార్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలి...

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం,అక్టోబర్ 31, ప్రభాతవార్త ః**

ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్దానిక ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాలలో పాలేరు నియోజకవర్గ పోలింగ్ అధికారులకు, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరైన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలేరుకు సంబంధించి 5 300మంది పోలింగ్ అధికారులకుగాను 289మంది, ఖమ్మంకు సంబంధించి నాటి శిక్షణకు హాజరైనట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటనే దానిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండానల్నారు. విధుల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల మార్క్ జాబితాపై జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికెల విదులకు సంబందించి ప్రతి విషయాలు బుక్‌లెట్ రూపంలో అందడించడం జరిగిందని, అట్టి వానిని చదువుకొని అవగాహన పొందాలన్నారు. చెక్‌లిస్ట్ ఇవ్వడం జరుగుతుందని, చెక్‌లిస్ట్ ప్రకారం వెళ్ళాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి 2వ శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎం ల హ్యాండ్స్ శిక్షణను పరిరశీలించి వారికి అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విధులు అప్రమత్తంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు రిటర్నింగ్ అధికారి ఎస్డీసి రాజేశ్వరి, జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారిణి, జిల్లా వ్యవసాయ అదికారిణి విజయనిర్మల, జిల్లా విద్యాధికారి సోమశేఖర్‌శర్మ, తహాశీల్దార్‌లు రామకృష్ణ, సీహెచ్ స్వామి, శ్వేత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి గెలిపించి మంత్రిగా అవకాశం ఇవ్వండి.. అభివృద్ధికి తోడ్పడండి

## -ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో మంగళవారం గాంధీ చౌక్ సుందర్ టాకీస్ రోడ్‌లోని కొప్పు టవర్స్‌లో తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కోరుతూ గెల్లా కృష్ణవేణి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తాను మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రం బాలగంగాధర్ తిలక్, మాడిశెట్టి మదన్మోహన్, కల్వకుంట్ల గోపాల్, తూములూరీ లక్ష్మీనరసింహారావు, కొదమూరు మధు, పెనుగొండ శ్రీను, తల్లాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలువురు పుర ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంకు చెందిన పలువురు పుర ప్రముఖులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మూర్తిని కలిసి, శాలువాతో సత్కరించారు. యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామచారి, పుల్లయ్య, వెంకట రామయ్య, మొరం పాపారావు, ప్రసాద్, లక్ష్మి, ఆకుల సురేష్, నాయుడు, గీత, పైన



నాగేశ్వరరావు, సిహెచ్.తిరుపతి, సిహెచ్.దాని శ్రీనివాస్, మేకల సుగణ రావు తదితరులు ఉన్నారు. ఖమ్మం నగరంలోని 41వ డివిజన్‌లో నివాసం ఉంటున్న ప్రముఖ న్యాయవాది మలీదు నాగేశ్వరరావు, ఐరన్ వ్యాపారి జానీల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిశారు. రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌కు ఎంపికైన ఆర్‌జేసీ విద్యార్థులు

## అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

**ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 31, ప్రభాతవార్త ః**

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కానిస్టేబుల్ పోస్టుల సెలక్షన్‌లో ఖమ్మం నగరంలోని ఆర్జీసీ కళాశాల విద్యార్థులు 12మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తమ కళాశాల నుండి 2023వ సంవత్సరంలో 12మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం గర్వకారనమన్నారు. తమ కళాశాల విద్యతో పాటు విద్యార్థులకు ఆసక్తి గత రంగాల్లో వారికి తర్ఫీదునిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కళాశాలలో ఎన్‌సీసీలో శిక్షణ ఇవ్వడం కూడా విద్యార్థులు పోలీస్ ఉద్యోగాలు సాధించడానికి ఒక కారణమన్నారు. దీనిలో



భాగంగానే ఇప్పటికే పలువురు విద్యార్థులు సైంటిస్టులుగా ప్రభుత్వ అధికారులుగా, క్రీడాకారులుగా, కళాకారులుగా, వివిధ రంగాల్లో ఉద్యోగులుగా స్థిరపడినట్లు వివరించారు. భవిష్యత్ లోనూ ఇదే ఒరవడి కొనసాగించేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుందని వెల్లడించారు. కాగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం చంద్రబాబుకు బెయిల్ రావడంపై మంత్రి పువ్వాడ హర్షం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



మాజీ సీఎం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరుతో జైలు నుండి ఆయన విడుదలైన సందర్భంగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సుధీర్ఘకాలం పాటు విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి చంద్రబాబు అని పువ్వాడ పేర్కొన్నారు. చంద్రబాబును కుట్రలో భాగంగా అరెస్ట్ చేశారని, ఆ కుట్రలను తిప్పికొట్టి వారు చేస్తున్న న్యాయపోరాటంలో అంతిమంగా న్యాయం విజయం సాధిస్తుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.




# మొండికుంటలో బట్టా విజయ్‌గాంధీ ఆత్మీయ సమ్మేళనం

అశ్వాపురం,అక్టోబర్31,ప్రభాతవార్త. కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఆశావహ ఎమ్మెల్యే అభ్యర్థి,బూర్గంపాడు మాజీ జెడ్పిటీసీ బట్టా విజయ్‌గాంధి మంగళవారం మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి నియోజకవర్గంలోని ఆళ్ళపల్లి, గుండాల, కరకగూడెం ,పినపాక, మణుగూరు, అశ్వాపురం మరియు బూర్గంపాడు మండలాల కాంగ్రెస్ పార్టీ విజయ్‌గాంధీ అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్‌గాంధీ మాట్లాడుతూ ఏఐసీసీ,టీపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశానని,పినపాక ఎమ్మెల్యే టికెట్ తనకు కాకుండా పాయం వెంకటేశ్వర్లుకు కేటాయించడంపట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.విజయ్‌గాంధీకి టికెట్




కేటాయించకపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తంచేస్తూ బూర్గంపాడు మండలానికి చెందిన మేకల రామకృష్ణ,గోనెల ప్రశాంత్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా య్నికి ప్రయత్నించగా పక్కనేవున్న యువకులు అడ్డుకున్నారు. మరో యువకుడు కత్తితో చేయి కోసుకునేందుకు యత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకుంది.వారిని విజయ్‌గాంధీ సముదాయించి కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయం చూసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన కోనేరు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు మండల కేంద్రంలో మంగళవారం పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి కోనేరు సత్యనారాయణ(చిన్ని) కలిశారు. అనంతరం ఎన్నికల ప్రచారం, మ్యానిఫెస్టో, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపైన ప్రత్యేకంగా చర్చించారు. తొలుత కోనేరు చిన్నిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై 160 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్, చేపల మార్కెట్, గోల్డ్ షాపు లైన్, రామాలయం టెంపుల్ ఏరియాలకు చెందిన సుమారు 160 కాంగ్రెస్ కుటుంబాల వారు మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందరికీ గులాబి కండువా కప్పి ఆయన సాదరంగా బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

### ప్రతిజ్ఞ చేయించిన ఎఫ్ఆర్ తేజస్విని

పినపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు మండల వ్యాపనతంగా అధికారులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ తేజస్విని సిబ్బందితో కవాతు నిర్వహించి ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 'దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పరిరక్షించడానికి నాకు నేనుగా అంకితమవుతూ నాతోటి దేశ పౌరులలో ఈ సందేశానికి వ్యాప్తి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని సత్యనిష్ఠతో నేను ప్రమాణం చేస్తున్నానని, సర్దార్ వల్లభాయి పటేల్ దార్శనీయత చర్యలతో సాకారం అయిందని నా దేశ అంతర్గత భద్రతను కాపాడానికి నా స్వంత తోడ్పాటును అందించడానికి నేను సత్యనిష్ఠతో తీర్మానిస్తున్నాను' అని ఎఫ్ఆర్ఓ. తేజస్విని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అటవీ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ నిత్యవసర సరుకులు పంపిణీ

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :



మండలంలోని పాములపల్లి ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో బాధ పడుతున్న జి.ప్రసాద్‌కు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :



మణుగూరు ఏరియా పీకే ఓసీ-2లో డంపర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న మహబూబ్ జానీ షభానా దంపతులు తమ కుమారుడి అమన్ మహీన్ జన్మదిన వేడుకల సందర్భంగా సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు క్వింటా బియ్యం మంగళవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా, యాకూబ్ అలీ, ముస్తాఫా, ఖాజామొయినుద్దీన్, సలీమా, షమీనా, మహరున్నేసా బాలవెలుగు పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, సుహాసిని దేవిలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కామ్రేడ్ కేవల్ మహీంద్రా భవన్ నందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, శ్రీనివాసరావు, రవికుమార్, యోహాన్, భాస్కర్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 31 :



మణుగూరు మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధానీ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీరావు, పుచ్చకాయల శంకర్, కనకయ్య, వెంకట్రావ్‌గౌడ్, శివ, వరలక్ష్మీ, సౌజన్య, రాజేష్, సాంబ, రాంమూర్తి, రాములు, రవి, మధుకుమార్, వెంకన్న, శ్రీనివాసరావు, సురేష్, సాంబశివరావు, కృష్ణ, రాజు, నాగేశ్వరరావు, అశోక్, మహేష్, సంపత్, హరిశంకర్, నగేష్, మంగమ్మ, దేవి, సన, మౌనిక పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 104వ ఆవిర్భావదినోత్సవం

అశ్వాపురం,అక్టోబర్31,ప్రభాతవార్త. ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మొండికుంటలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ 1920నుండి నేటివరకు కార్మికులకు అనేక హక్కులు చట్టాలను సాధించిన ఘన చరిత్ర కలిగిన పోరాటసంఘం ఏఐటీయూసీ మాత్రమే అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కోరెం శ్రీలత నాయకులు హంసవేణి శైలజ కళావతి సుశీల రజిత రమణ పుల్లమ్మ పద్మ సుగుణ నాగమణి సాహితి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసి

పినపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండల పరిధిలోని జానంపేట ఎంపిటిసి పొలిశెట్టి హరీష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భాజపాతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని కర్నాటక ఎమ్మెల్సీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల ఇంఛార్జీ సతీశ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయనతో పాటు ఇల్లెందు నియోజకవర్గ భాజపా అభ్యర్థి రవిందర్‌నాయక్ మాట్లాడారు. కర్నాటక నుంచి కాంగ్రెస్‌కు చెందిన డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలు తెలంగాణలో వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కర్నాటకలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్కహామీకూడ నెరవేరలేదని అవే మోసపూరిత వాగ్ధానాలను తెలంగాణలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి మయంగా మారిందని అన్నారు. కేవలం కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఉచిత విద్య, వైద్యం వంటివి అందని ద్రాక్షలా మారాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మబలిదానాలను సైతం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వంటి హామీలు నీటిమీద రాతలుగా మారాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వల్ల రాష్ట్రం భ్రష్టుపట్టిపోయిందన్నారు. కేవలం భాజపాతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికల్లో భాజపాకు ఓటేసి గెలిపించాలన్నారు. ఇప్పటికే మోదీ, అమిత్‌షా, నడ్డా తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జీ బాలగాని గోపి, నాయకులు సోమసుందర్, మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, రాంచందర్, రామారావు, సంజీవరెడ్డి, విమల్‌కుమార్‌జైన్, రాంచందర్‌నాయక్, మావునూరి మధు, మిర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను బహిష్కరిస్తున్నాం: ఉద్యమకారులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందులో నిర్వహించతలపెట్టిన కేసీఆర్ సభను ఉద్యమకారలందరం బహిష్కరిస్తున్నామని ఇల్లెందు నియోజకవర్గ ఉద్యమకారులు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమసమయంలో ఎన్నోపోరాటాలు త్యాగాలు, పోలీసు కేసులను సైతం తట్టుకున్నామన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాతు ఎంతో గుర్తింపు వస్తుందని ఇన్నినాళ్లు వేచిచూచామని ఐనప్పకటికీ ఉద్యమకారులకు సముచిత గౌరవం కూడా ఇవ్వడం లేదన్నారు. కనీసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాలకు ఉద్యమకారులకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు. నామినేటెడ్ పోస్టులకు సంబందించి కూడా ఉద్యమకారులకు రాకుండా వలసవాదులు అడ్డుకుంటున్నారని ఇల్లెందులో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ ఏనాడు ఉద్యమకారులను పట్టించుకున్న పాపానపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు దేవిలాల్‌నాయక్, బుచ్చిరెడ్డి, వెంకన్న, అజ్మీరభావుసింగ్, సిరిమల్ల రాజు, ఈసం నర్సింహారావు, ఆదూరి రవి, భూక్య లాల్‌నాయక్, ఎస్కే. గౌస్‌జమాల్, నర్సింహారావు, వెంకటనారాయణ, కంచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలి

కామేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త ః

కామేపల్లి ఆర్సీఎం చర్చిలో మంగళవారం పారిశుద్ధ జపమాల మాత పండుగను ఘనంగా నిర్వహించారు9. ఈ సందర్భంగా



సాంప్రదాయబద్దంగా అత్యంత భక్తి శ్రద్దలతో, ఆనందోత్సవాలతో క్రైస్తవ సోదరులు పండుగను జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనలకు హాజరైన కారేపల్లి విచారణ గురువులు రెవరెండ్ కె ప్రకాష్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. పరిశుద్ద మరియమ్మ, లోక రక్షకుడైన యేసుక్రీస్తు సందేశాన్ని చాటి చెప్పారు. క్రైస్తవ సోదరులు జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. సత్ ప్రవర్తనతో మెలగాలని అన్నారు. ప్రార్ధన జీవితం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమన్నారు. అనంతరం అన్నదానాన్ని విచారణ గురువులు ప్రకాష్ ప్రార్ధన చేసి ప్రారంభించారు. ఘనంగా నిర్వహించిన ఈ పండుగ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, చిప్పలపల్లి పుల్లయ్య, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, బుట్టి ప్రభాకర్, మార్కపూడి రాంబాబు, చిలుముల సెల్వరాజు, వీరబాబు, శ్రీకాంత్, చిప్పలపల్లి ఉష, స్వరూప, మాగంటి నాగమణి,



మాగంటి బిక్షం, ఎల్ల బత్తిని కళ్యాణి, సిహెచ్ చిట్టి, మేదర లక్ష్మీ, కురం రాంబాయమ్మ, చిలుముల హైమావతి, వీరమ్మ, శీలపాక కురపమ్మ, సైదమ్మ, బన్నీ, మాగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



**కామేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ భారత తొలి మహిళా ప్రధానమంత్రి , ఉక్కు మహిళా, భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్దంతి కార్యక్రమంను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... దేశంలో ఉన్న పేదరికం రూపుమాపటానికి గరీబ్ హటావో అనే నినాదంతో బడుగు, బలహీన వర్గాలను ఉన్నత స్దాయికి తీసుకురావడానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి వారి అభ్యున్నతికి పాటుపడ్డారని, రాజభరణాలు రద్దు, బ్యాంకులను జాతీయకరణ, చేసి ప్రజలందరికీ చేరువ అయ్యే విధంగా చేసిన ఘనత వారిదని, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన ఘనత ఇందిరమ్మకే దక్కిందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరవనితని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీని ప్రదాని చేయుట కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసే రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, మండల యూత్ కాంగ్రెష్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, ఉప సర్పంచులు బానోతు బాబు, భూక్యా శ్రీరాములు, నాయకులు కొర్ర రాములు, చామంతుల విశ్వనాధం, కోలా వెంకటేశ్వర్లు, భూక్యా బాలునాయక్, బత్తుల ఉపేందర్, దీవెల రంగయ్య, మహిళా నాయకురాలు కొర్రద్వాలి, ఎన్నమాల సుశీల, యువజన కాంగ్రెస్ నాయకులు గండుసాగర్, అజ్మీర శివ, తంగేళ్ళపల్లి తిరుపతయ్యర, కాలంగి చలం, షేక్ దస్తగిరి, పుచ్చకాయల అప్పారావు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:** అధికార భారాస నుంచి బయ్యారం మండలంనకు చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇల్లెందులోని కోరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో సుమారు 100మందికి పైగా కాంగ్రెస్ గూటికి చేరడంతో వారందరిని జడ్పీఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాస ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పటికీ ఎటువంటి సముచిత న్యాయం ఇవ్వకపోవడం అభివృద్ధికి నోచుకోకపోవడం వల్లనే ప్రజా ప్రతనిధులు కాంగ్రెస్‌లో చేరారన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుందని భావించి అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో భారాస ఓటమి ఖాయమని మూడో సారి కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## నేటి కేసీఆర్ సభకు దూరంగా మడత



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందులో నేడు జరగబోయే భారాస ప్రజా ఆశీర్వాద సభకు హాజరవ్వట్లేదని మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏక్తాహౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌లో సభలో మడత వెంకట్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. తనకు గతంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేదన్నారు. ఆనాడు మడత రమావెంకట్‌గౌడ్ ఇల్లెందు ఛైర్మన్‌గా ఉన్న క్రమంలో మున్సిపాలిటికి నిధులు కావాలా లేక నీకు పదవికావాలా అన్న కోనంలో మాట్లాడారని ఆ పరిస్థితుల్లో ఇల్లెందు అభివృద్దే లక్ష్యంగా నిధుల కోసమే పోరాడి ఇల్లెందుకు 40ఏళ్ల వరకు ఉపయోగపడేలా రూ.120కోట్ల నిధులను తీసుకొచ్చినట్లు తెలిపారు. నాడు తమ పాలకవర్గంలో తెచ్చిన నిధులకు సంబందించిన అభివృద్ధి పనులే నేటికీ కొనసాగుతున్నాయన్నారు. తన వెంట కొనసాగుతున్న అభిమానులు, ప్రజలు ఎటువెళ్లమంటే అటు వెళ్లేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. ముఖ్యమంత్రి నేడు జరగబోయే సభలో ఖచ్చితమైన హామీ ఇస్తే భారాసలో చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రమేశ్, కమల్‌కోరి, గుండంపల్లి సతీశ్, ఏటూజడ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలు

**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్పీఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. పేదిరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశట్టారని అన్నారు. ఇందిగాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియోల్, జాఫర్, ఐఎన్‌టీయూసీ నాయకులు లింగాల జగన్నాథం పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది దుర్మార్గమైన రాజకీయచరిత్ర: లింగాల

**మధిర,అక్టోబర్31(ప్రభాతవార్త)**

ప్రశాంతంగా శాంతిభద్రలతో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రేరేపించడం ఆపార్టీ దుర్మార్గమైన రాజకీయ చరిత్రకు నిదర్శనమని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం మధిరలోని బిఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని కూడా గాంధేయమార్గంలో సాగించి రాష్ట్రాన్ని సాధించి తొమ్మిదిన్నరేళ్ళుగా ఎక్కడా ప్రజలకు శాంతిభద్రతలకు, సాధారణజీవనానికి



ఇబ్బందులు కలుగకుండా సిఎం కెసిఆర్ నాయకత్వంలో పాలన సాగుతోందన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధిలో అగ్రభాగాన ఉన్న పరిస్థితులను జీర్ణించుకోలేని కాంగ్రెస్‌పార్టీ అధికారంకోసం రాష్ట్రంలో అరాచకాలను సృష్టించేందుకు యత్నిస్తున్నదన్నారు. తప్పునుతప్పుగా అంగీకరించలేని కాంగ్రెస్ నాయకులు దాడి సంఘటనను వక్రీకరించి ఎన్నికల డ్రామాగా మాట్లాడడం దురదృష్టకరం దుర్మార్గం అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యంలో మంచివికాదని హితవు పలికారు. ఈసంఘటనను ఖండిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్‌లకు వినతిపత్రాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు లింగాల తెలిపారు. ఈసమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ బాధ్యులు కనుమూరివెంకటేశ్వరరావు, అరిగె‌శ్రీను, బొగ్గులభాస్కర్‌రెడ్డి, శీలంవెంకటరెడ్డి, రంగిశెట్టికోటేశ్వరరావు, చిత్తారునాగేశ్వరరావు, కరివేద నుధాకర్, బిక్కి ప్రసాద్, నరేందర్‌రెడ్డి, వైవిఅప్పారావు, ఇక్బాల్, కూనసరేందర్‌రెడ్డి లతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కండువా కప్పుకున్న వార్డు సభ్యులు



**దమ్మపేట రూరల్,అక్టోబర్ 31 (ప్రభాతవార్త) :**

స్థానిక మండలపల్లి పంచాయితీకి చెందిన బిఆర్ఎస్ అనుచర వార్డు సభ్యులు మంగళవారం యువజన నాయకులు సాయిల నర్సింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వార్డు సభ్యులు చీదర నాగమణి, సోడెం సీత, కొర్సా పోలమ్మ, తోలెం లక్ష్మి, సోయం కృష్ణవేణి ఐదుగురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ పార్టీలోకి ఆహ్వానించి కండువాకప్పి కాంగ్రెస్ సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానిలో భాగంగానే ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వైపు ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. మండలంలో ఇంకా అనేక మంది ప్రజాప్రతినిధులు పార్టీలోకి రావడానికి సంసిద్ధంగా ఉన్నారని త్వరలోనే మా నాయకుడి రాకతో భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు మంచి రాజకీయ నాయకులకు అవకాశం ఇస్తారని. అది కాంగ్రెస్ నాయకులకే అనే విషయాన్ని మరచిపోవద్దు అన్నారు. కార్యక్రమంలో మండలపల్లి కాంగ్రెస్ నాయకులు ఆకుల కృష్ణారావు, సీనియర్ నాయకులు రావు గంగాదరరావు, ఆలపాటి ప్రసాద్, యరగొర్ల రాధాకృష్ణ, చిన్నశెట్టి యుగందర్, రొయ్యల కుమార్, ఆళ్ళపండు బాబు, తదితరులు ఉన్నారు.

## బాణసంచా కాల్చి సంబురాలు



**దమ్మపేట, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):**

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ రావడంతో మండల కేంద్రం దమ్మపేటలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ మంగళవారం రాత్రి సంబురాలు చేసుకున్నారు. టిడిపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. నిజం నిలకడ మీద తెలుస్తుందని గుడ్డ కాల్చి మీద వేసినంత మాత్రాన నిజం అబద్ధం అవదని నిజం నిప్పులాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వలీపాషా, పారుపల్లి భద్రం, గడ్డిపాటి సత్యం, గడ్డిపాటి బాబు, కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, పసుమర్తి పెద్దబాబు, రాధాకృష్ణ, పర్వతనేని ప్రసాద్, రావు గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### రాగమయి ఆధ్వర్యంలో ఇందిరాగాంధి వర్ధంతి వేడుకలు



**కల్లూరు, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)**

భారతదేశపు మొదటి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ నాయక్, బాగం ప్రభాకర్ చౌదరి, నాగిరెడ్డి, సత్యంబాబు, నరసింహ, కెవిఆర్, తురాబలి, రావిబోయిన శ్రీను, దేవరపల్లి వెంకటేశ్వరరావు, హరిబాబు, కత్తి కృష్ణారెడ్డి, ఉస్మాన్, పి. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12 కిలోల గంజాయి పట్టివేత

**భద్రాచలం(క్రైం, (ప్రభాతవార్త):**

కూనవరం చెక్ పోస్టు మంగళవారం ఉదయం విజయలక్ష్మి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఖమ్మంకు చెందిన షేక్ నన్నే సాహెబ్, అవుల వర్ధన్, గొడ్డ గోపిలు ఖమ్మంలో డిగ్రీ చదువు కుంటున్నారు. వీరు మోటార్ సైకిల్‌పై 12 కిలోల గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని పోల్లూర్ పరిసర ప్రాంతాలలో శ్రీరామ్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి ఖమ్మంలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 3.55లక్షలు ఉంటుందని సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## టిడిపి నేతల సంబరాలు



**తల్లాడ, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జైలుకు పంపిందని, 50 రోజులకు కోర్టు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా మంగళవారం టిడిపి మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలో జగన్ వైఖరిని నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అణిచివేస్తున్నారని, అందులో భాగంగానే చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని రాము, కొమ్మినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి



**అశ్వాపురం,అక్టోబర్31,(ప్రభాతవార్త).**

భారతదేశ తొలి మహిళా ప్రధాని ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్‌బాబు, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, కాకా రాములు, జానపాటి నాగేశ్వరరావు, కొండబత్తుల ఉపేందర్, లొడిగ నర్సింహారావు, కొమరం భాస్కర్, గుర్రం చెన్నయ్య, పద్దం నర్సింహారావు, కంట్లమయ్య, మల్లెల కరుణ్, రామకృష్ణ, కన్నయ్య పాల్గొన్నారు.

## రూ.2,38,300 నగదు స్వాధీనం

**భద్రాచలం (ప్రభాతవార్త):**

భద్రాచలంలోని కూనవరం రోడ్డు చెక్ పోస్టు వద్ద మంగళవారం భద్రాచలం ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా కూనవరం వైపు నుండి భద్రాచలం వైపు వస్తున్న ఒక వాహనంలోని ఒక వ్యక్తి వద్ద నుండి రూ. 2,38,300 నగదు ఎటువంటి పత్రాలు లేకుండా ఉండడం వల్ల స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## చంద్రబాబు విడుదల పట్ల హర్షాతిరేకాలు



**మధిర,అక్టోబర్31(ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సిఎం చంద్రబాబునాయుడు మంగళవారం మధ్యంతర బెయిల్‌పై విడుదల కావడంతో తెలుగు తమ్ముళ్ళలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఆయన విడుదల అనంతరం మధిర పట్టణంలోని వైఎస్సార్‌జంక్షన్, తెలంగాణతల్లివిగ్రహం వద్ద, అంబేద్కర్‌సెంటర్, రాయపట్నం సెంటర్‌లతో పాటు పలు గ్రామాల లో పెద్దఎత్తున ఆపార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు బాణాసంచా కాల్చుతూ హర్షాతిరేకాలను వ్యక్తంచేసారు. ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. వాసిరెడ్డిరామనాథం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పైశాచిక మనస్తత్వంతో అక్రమకేసులను బనాయించి వ్యవస్థలను అధికారంతో గుప్పిటపెట్టుకుని చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించారని, ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో జరుగుతున్న ఎన్నికల్లో జగన్‌కు స్నేహహస్తం అందిస్తున్న కెసిఆర్ ఓటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులో అరెస్ట్ వ్యవహారంలో సూత్రదారులు, పాత్రధారులైన మోడి, జగన్‌లతో పాటు వారికి వంతపాడే కెసిఆర్‌లను ప్రజలు పాతళానికి తొక్కేరోజులు దగ్గరపడ్డాయని రాష్ట్రనాయకుడు శేఖర్‌బాబు, ఖమ్మంపార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు అన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌రావడం పట్ల హర్షం

**సారపాక, (ప్రభాతవార్త):**

రాజమండ్రి జైలులో ఉంచిన నారా చంద్రబాబు నాయుడు బెయిలు మీద విడుదలైన సందర్భంగా సారపాక సెంటర్ నందు మండల తెలుగుదేశం పార్టీ, ఐటీసీ భద్రాచలం టీఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, టీఎన్‌టీయుసీ చైర్మన్ గల్లా నాగభూషణం, అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ నాయకులు తాళ్లూరి జగదీష్, కాకర్ల సత్యనారాయణ, కంచేటి వెంకటేశ్వర్లు, నెట్టెంభాస్కర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో వంద కుటుంబాలు చేరిక

**పేదలను ఆదరించేది బీఆర్ఎస్ మాత్రమే....**

**మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్**





*కారేపల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) :*
నిరుపేద వర్గాలను ఆదరించేది టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం భాగ్యనగర్‌తండాలో 50గుట్ల కింది గుంపు గ్రామంలో 50కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరారు. వైరా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కారేపల్లి మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా భాగ్యనగర్‌తండాదద గుట్ట కింది గుంపు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ..... బీఆర్ఎస్ పేదల ప్రభుత్వమని, పేదలను ఆదరించేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమంలో ఏలాంటి లోటు లేకుండా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పథకాలు పోయి,అవినీతి రాజ్యమేలుతుందని, గత కాంగ్రెస్ పాలన చరిత్ర తెలిజేస్తుందన్నారు. పార్టీలోని ప్రతి కార్యకర్తకు ఏలాంటి ఆపద లేకుండా చేస్తానన్నారు. అంతకు ముందు మాదారంలో డోలమైనట్ మైన్స్ ఉద్యోగి మంకెన సైదయ్య, పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఉద్యోగిని సన్మా నించారు. గుంపెళ్లగూడెం, పేరుపెల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఉసిరికాయలపల్లిలో వివాహ వేడుకలో పాల్గొని వధు,వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, ప్రముక న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సర్పంచులు ఇస్లావత్ సుజాత, బన్సీలాల్, గుగులోత్ నక్రు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, ఎస్‌కె గౌసుద్దీన్, ఎస్‌కె గౌస్‌పాషా, అడపా పుల్లారావు, జర్పుల రమేష్, వాంకుడోత్ నక్రు తదితరులు పాల్గొన్నారు.

# నేటి భారత్ అభివృద్ధికి నాటి ఇందిరా విధానాలే మూలం



*కారేపల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) :*
నేడు భారతదేశంలో జరుగుతున్న అభివృద్ధిలో నాడు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వం అమలు చేసిన విధానాలే కారణమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు సురేందర్ మన యార్లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు మంగళవారం కాంగ్రెస్ నేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళ ప్రధానిగా ఉక్కు మహిళ గా దేశానికి ఎంతో సేవ చేశారని, తన తండ్రి నెహ్రూ తో బాల్య భారత దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారని, అన్నారు మహాత్మా గాంధీ స్వాతంత్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు యువకులు విద్యార్థులు దీక్షకు సంఘీభావంగా ఉన్నారని ఆ రోజుల్లో బ్రిటిష్ వారి ఆలోచనలు కుట్రలు జాతీయ నాయకులకు తెలిసేలా శ్రీమతి ఇందిరాగాంధీ వానర సైన్యాన్ని ఏర్పాటు చేసి స్వాతంత్రం లో తన వంతు పాత్ర పోషించారని తెలియజేశారు. అదే విధంగా దేశ స్వాతంత్రం కోసం ఎన్నో సార్లు జైలు జీవితాన్ని అనుభవించి జైల్లోనే రాజీవ్ గాంధీ జన్మనిచ్చిందని తన జీవితమంతా దేశ సేవకు అంకితం చేసిందని తెలిపారు. బ్యాంకులను జాతీయం చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని, గరీబీ హటావో కార్యక్రమం ద్వారా పేదరికాన్ని రూపుమాపాలని తపించారని, పేర్కొన్నారు అదేవిధంగా చాలా సంక్షేమ పథకాలు దేశ ప్రజల కోసం ప్రవేశ పెట్టారని వారు తెలియజేశారు. అతి పిన్న వయసులోనే వారు పార్టీకి చేసిన సేవకు గాను 1959లో ఏఐ సి సి ప్రెసిడెంట్ గా నియమితులై కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించారని, 1966–77 వరకు మూడు పర్యాయాలు మరియు 1980 లో నాలుగో సారి ప్రధాని పదవి చేపట్టి దేశానికి ఎనలేని సేవ చేశారని వివరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్ మల్లెల నాగేశ్వరరావు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు మైనార్టీ నాయకులు తాజుద్దీన్ మధ్య బోయిన మల్లేష్ భూక్యా రంజిత షేకు నన్నా పప్పుల హరీష్ వాంకుడోత్ గరువయ్య హామ్‌కి రాములు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళారుల అండతో సొసైటీ నుంచి తొలగించారు

**సమస్య పరిష్కారం కాకపోతే ఎన్నికల బహిష్కరణ**



సొసైటీ సభ్యులుగా తొలగించి అర్హత లేని వారిని

*కారేపల్లి,అక్టోబర్ 31, (ప్రభాతవార్త) :*
చెరువునే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమను అన్యాయంగా కొంతమంది దళారులు సొసైటీ నుంచి తొలగించారని, తిరిగి యధాస్థానంలో తమను నియమించాలని కోరుతూ మంగళవారం గేటు కారేపల్లి రామకృష్ణాపురం మత్స్యకారులు మండల తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ సభ్యులు పిట్టల సత్యనారాయణ మాట్లాడుతూ గేటు కారేపల్లి, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు సుమారు 200 ఎకరాల విస్తీర్ణం కలిగిన గేటుకారేపల్లి పెద్ద చెరువు, పలు కుంటలలో 86 మంది ఏళ్ళ తరబడి సొసైటీ సభ్యులుగా కొనసాగుతున్నామన్నారు. సుమారు గత ఐదేళ్ల క్రితం వరకు కొనసాగిన తమను కొంతమంది దళారులు ప్రవేశించి అర్ధాంతరంగా సొసైటీ సభ్యులుగా తొలగించి అర్హత లేని వారిని సొసైటీలో సభ్యులను చేశారన్నారు. మత్స్యకారుల జీవనాధారం చెరువులే అని అటువంటి వాటిలో దళారుల ప్రవేయంతో మత్స్యకారుల జీవనాధారం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నామని అయినా స్పందించలేదన్నారు. ప్రస్తుతం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశామని తమ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. అకారణంగా తమను సొసైటీ సభ్యులుగా తొలగించిన వారిపై చర్యలు తీసుకొని తక్షణమే తమను సొసైటీ సభ్యులుగా నియమించే వరకు ఊరుకునేది లేదని, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ స్పందించి తమను సొసైటీ సభ్యులుగా నియామకం చేపట్టాలని కోరారు. కాగా కరేపల్లి, పేరుపల్లి మత్స్యకారులు ఈ సమస్యకు మద్దతిస్తున్నామని, సమస్య పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఆడప వీరయ్య, రెడ్డబోయిన పెద్ద వెంకన్న, పిట్టల వెంకటేశ్వర్లు, రెడ్డి బోయిన చిన్న వెంకన్న, రామకోటి, తురక నారాయణ, గణపవరపు లక్ష్మీనారాయణ, పేర్ని వెంకటేశ్వర్లు, కారేపల్లి, పేరుపల్లి సొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య, బుడిగ సత్యనారాయణ, రెడ్డి బోయిన కొండయ్య తురక రవి, దడిదల జనార్ధన్, తురక కోటి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివి వితరణ

*వైరా,అక్టోబర్31,(ప్రభాతవార్త):*
గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న లయన్ సిహెచ్.వి.మురళి మనువరాలు విహాత్రిలోక్ష పుట్టినరోజు సందర్భంగా వైరాలోని టిఎస్ఆర్‌జెసి పాఠశాలలో 650 మంది విద్యార్థులకు రూ.50వేలు విలువ చేసే 58 ఇంచెస్ టివి అందించారు. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సిహెచ్.వి.మురళిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, యనమద్ది శ్రీను, సైదులు, స్కూల్ ప్రిన్సిపాల్ కె.విజయ, రత్నమాల, సిబ్బంది పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం ప్రారంభం



*కారేపల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) :*
ఆధ్యాత్మికత జీవనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టని గురుస్వామి గోదుగు శ్రీనివాస్, కేసగాని బాలకృష్ణ గురుస్వాములు అన్నారు. కారేపల్లి షిర్డీ సాయిబాబా మందిర గుడి పక్కన గల అయ్యప్ప పీఠం వద్ద గురుస్వాములు గొడుగు శ్రీనివాస్‌చ కెసగాని బాలకృష్ణ, బోళ్ల కొమరయ్య, జంగ వెంకటేశ్వర్లు, దానబోయిన సమ్మయ్య, మేకల సతీష్ స్వాముల ఆధ్వర్యంలో నిత్యాన్న దాన కార్యక్రమం ఐదవ సంవత్సరంలో భాగంగా 41 రోజుల పాటు నిర్వహించనున్న అయ్యప్ప స్వాముల నిత్యాన్న దాన కార్యక్రమాన్ని బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నిత్య అన్నదాన కార్యక్రమానికి అందరు వచ్చి అయ్యప్ప స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా గురుస్వాములు తెలిపారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని, మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి సన్మార్గంలో నడిచేలా చేస్తుందన్నారు. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా భావిస్తుంటారని అన్నారు.

## కొత్తాపై దాడి చేయడం అమానుషం



*కారేపల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) :*
బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డిపై దుండగులు దాడి చేసి గాయపరచటం హైయమైన చర్యని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోకవటం చేతకాకనే కొన్ని రకాల శక్తులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రభాకర్ రెడ్డిపై దాడికి పాల్పడని, అందుకు కారుకులైై వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు హన్మకొండ రమేష్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, బద్దూలాల్, గౌసుద్దీన్, బానోత్ కుమార్, భూక్య చందూనాయక్, కరణ్ సింగ్,రోషయ్య, భూక్య రాంకిషోర్, బానోత్ కోటి, సోమందులు నాగరాజు పాల్గొన్నారు.

## గుత్తికొండ మరియమ్మకు ఘన నివాళులు

*వైరా,అక్టోబర్31,(ప్రభాతవార్త):*
వైరా మండల పరిధిలోని 4వ వార్డు మాటూరుపేట గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుత్తికొండ వీరబాబు నాయనమ్మ గుత్తికొండ మరియమనమ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహానికి సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల నాగరాజు, నండ్రు నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల శ్రీకాంత్, రేచర్ల నాగేశ్వరరావు, గుడిమల్ల జ్ఞానరత్నం, కంభంపాటి సత్యనారాయణ, యామాల భాస్కర్, పాణెం భాస్కర్, అంబటిపూడి నాగరాజు, బండ్ల కృష్ణయ్య, అబ్బూరి కాంతయ్య, నీలం మధు, రాజేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# చంద్రబాబు విడుదల పట్ల దేశం నేతల హర్షం

సత్తుపల్లి,అక్టోబర్ 31, (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంగళవారం మధ్యంతర బెయిల్ రావడంతో తెలుగుదేశం పార్టీ నేతలు, తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో మరియు వేంసూరులో చంద్ర బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 రోజుల పాటు ఉన్న ఆయనకు హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్‌తో మంగళవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. ఎలాంటి మచ్చ లేని మాజీ సీఎం చంద్రబాబును అరెస్టు చేసి రాజకీయ వేధింపులకు గురి చేయడం, జగన్ ప్రభుత్వం నియంతృత్వానికి రానున్న రోజులలో ప్రజలు బుద్ధి చెబుతారని దేశం నాయకులు పేర్కొన్నారు.





చెడుపై అంతిమంగా మంచి విజయం సాధిస్తుందని చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని తెలుగుదేశం నేతలు, మహిళలు ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంచారు. వేంసూరులో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, తెలుగు మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మీ, కుమారి ,దేశం నాయకులు రాహుల్, సత్యనారాయణ, ప్రభాకర్, యేసోబు, బోలె, ప్రభాకర్, జిలాని తదితరులు పాల్గొన్నారు. సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో దేశం నాయకులు పోట్రు రామారావు, నాయకుల టి. రాంబాబు, ఎం. మోహన్; రావర్ల చందు, గుత్తా వెంకటేశ్వర్లు, రమేష్‌ల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తమ్ముళ్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల పట్ల సంబరాలు



కల్లూరు, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) అక్రమంగా అరెస్టై 50 రోజులు జైలు జీవితం గడిపిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంగళవారం కోర్టు ద్వారా బెయిల్ మంజూరు కావడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరులో టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు అభిమానులు, అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రక్తాలు పారిన చరిత్ర అందరికే తెలిసిందే

## - ఎంపిపి లక్కినేని అలేఖ్య

పెనుబల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రక్తాలు పారిన చరిత్ర అందరికే తెలిసిందేనని, ఆ సంస్కృతి మళ్ళీ వచ్చిని తెలంగాణలో తిరగరాయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఎంపిపి లక్కినేని అలేఖ్య ధ్వజమెత్తారు. మంగళవారం వియం. బంజర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ హింసకు పాల్పడుతుందని, వచ్చిని తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చుపడుతుందని ఆరోపించారు. ఎన్నో ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడి 15 సంవత్సరాలుగా తెలంగాణలో ప్రతి బిడ్డను కడుపులో పెట్టుకుని చూసుకుంటూ చల్లగా చూస్తున్నారని, ఇది చూసి ఓర్వలేక కడుపు మంటతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హింసకు తెరలేపారని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజానీకం లోతుగా గమనించిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తాలు పారించే కాంగ్రెస్ పార్టీ కావాలా, వచ్చిని పల్లెలు ప్రశాంతంగా ఉండే కేసీఆర్ పాలన కావాలా తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి నుంచి చెబుతూనే ఉన్నారు కాంగ్రెస్, బిజెపి నాయకులు సంఘ విద్రోహ నాయకులుగా మాట్లాడుతున్నారని, అదే క్రమంలో రేవంత్‌రెడ్డి, అరవింద్, బండి సంజయ్, ఈటెల రాజేంద్రవంటి నాయకులు మొదటి నుంచి ఎన్నికల సమయంలో ఏదో విధంగా గొడవలు రేపాలని చూస్తున్నారని కేసీఆర్ చెబుతూనే ఉన్నారని, ప్రజలు ఈ పరిస్థితిని గమనించి కాంగ్రెస్ వారిని తరిమికొట్టేలా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దమ్ముంటే ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చూపించాలని, కానీ దొంగచాటుగా దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు దించడం హేయమైన చర్య అని, ఇది ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఆషామాషీగా రాలేదని, ఇది కేసీఆర్ తెలంగాణ అని, కేసీఆర్ అడ్డా అని, ఇక్కడ ఎవరి కుట్రలు, కుతంత్రాలు చెల్లవని, ఇక్కడ ఉన్నది బాహుబలి లాంటి కేసీఆర్ అని, దమ్ముంటే ఎన్నికల్లో మీ సత్తా చూపించుకోవాలని, అంతేకానీ ఇలా వ్యక్తులపై దాడి చేయటం సిగ్గుచేటని, నీతిమాలిన పని అని ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పకుండా ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని, ఎవరెన్నీ కుట్రలు, కుతంత్రాలు చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి సీఎం అయి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతారని ఎంపిపి అన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



సత్తుపల్లి,అక్టోబర్ 31, (ప్రభాతవార్త): భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, భారత రత్న, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం సిద్దారంరోడ్డులోని కొండూరు సుధాకర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్ర పటానికి సుధాకర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొండూరు నాటి భారత దేశంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను గుర్తు చేసుకొని కొనియాడారు. రానున్న కాలంలో ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో ఏర్పడటం ఖాయమని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అమలు చేసి తీరుతామని ఈ సందర్భంగా కొండూరు సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి రవీందర్ రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డా కిషోర్, దొడ్డా అమ్ములు, వెంకట నారాయణరెడ్డి, ధరావత్ నాగరాజు, ఖాదర్‌వలి, నాగేశ్వరరావు, హన్మంతరావు, అయ్యప్ప, కంభంపాటి కాంతారావు, దాసరి గంగులు, వెంగళ సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను జయప్రదం చేయండి

పెనుబల్లి, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) నేడు కల్లూరులో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని పెనుబల్లి మండల ప్రజలకు మండల జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్‌లు కోరారు. మంగళవారం వియం. బంజర్ సర్పంచ్ భూక్యా పంతులి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లూరుకు వస్తున్నారని, ఈ సభను మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. పెనుబల్లి మండలం నుంచి సుమారు ఇరవై వేల మంది హాజరు



కానున్నారని, అలాగే సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, దీనికి ప్రత్యేక నిదర్శనంగా ప్రజలు భారీగా హాజరు కావాలని వారు కోరారు.

## సర్దార్ పాపన్న గౌడ్ సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి

తల్లాడ, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) ఈ నెల 5వ తేదీన తల్లాడలో శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయ మైదానంలో సర్దార్ పాపన్నగౌడ్ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల గోపి గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన తల్లాడలో విలేకర్లతో మాట్లాడుతూ



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చించి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న గౌడ సంఘం ముఖ్యనేతలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దివ్యాంగుడిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

తల్లాడ, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) ఈ నెల 26వ తేదీన దివ్యాంగుడు మాగంటి వెంకటేశ్వర్లుపై దాడి చేసి అవమానపరిచిన బొల్లెపోగు రాములుపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు మోదుగు కృష్ణ డిమాండ్ చేశారు. మేడి నరేష్ అధ్యక్షతన మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుడు అని కూడా చూడకుండా దాడి చేసి అవమానపరిచిన బొల్లెపోగు రాములును 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం కఠినంగా



శిక్షించాలని, దివ్యాంగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్నం సీతమ్మ, బూరుగు లాలు, జీవన్, రవి, నరసింహా, సత్యనారాయణ, ప్రసాద్, కృష్ణవేని, నిర్మల, శ్రీను పాల్గొన్నారు.

## డిఎస్‌పి సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మేడి బసవయ్య

తల్లాడ, అక్టోబర్ 31, (ప్రభాతవార్త) ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మేడి బసవయ్యను ప్రకటిస్తున్నట్లు డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీలంతా జ్ఞానంతో ఆలోచించి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# వడ్డెర కులస్తులకు ఎమ్మెల్యే టిక్కెట్‌ని కేటాయించాలి

**కామేపల్లి,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
బీసీల 50-60 ఏళ్ల కలను బిజెపి పార్టీ నెరవేర్చని ఉందని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య స్పష్టం చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను కలిసి వడ్డెర కులస్తులకు ఎమ్మెల్యే టికెట్‌ని కేటాయించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని ఏళ్ల తరబడి అన్ని బీసి సంఘాలు అన్ని పార్టీలను అడుగుతున్నారని అందుకు అనుకూలంగా ఏ జాతీయ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ఇంతవరకు ప్రకటించలేదని తెలిపారు. మొట్టమొదటిసారిగా బిజెపి జాతీయ పార్టీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటించి బీసీల కోరికను నెరవేర్చుతున్నదని అన్నారు. రాష్టంలో ఉన్న బీసీ బిడ్డలు ఈ నేపథ్యంలో కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సి ఉన్నదని అన్నారు. ప్రతి బిడ్డలు ఈ నేపథ్యంలో కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సి ఉన్నదని అన్నారు. ప్రతి బీసీ బిడ్డ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులను చైతన్యవంతులను చేసి ఒప్పించి



బిజెపి పార్టీకి ఓటేసేటట్టు ప్రతి బిసి బిడ్డ చేమాలని అది మన కర్తవ్యం అన్నారు రాష్టంలోని బీసీ కులంలోని వడ్డెరలు రాష్టంలో 30 లక్షల మంది ఉన్నారని టిఆర్ఎస్ పార్టీ గాని కాంగ్రెస్ పార్టీ కానీ ఒక్క సీట్ అంటే ఒక్క సీటు కూడా ఇంతవరకు కేటాయించలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ గెలిస్తే దోర ముఖ్యమంత్రి అవుతాడు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఒక రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడు బిజెపి పార్టీ గెలిస్తే ఒక బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడని అది గమనించాలని కోరారు. రాష్టంలో 30 లక్షల మంది కలిగిన వడ్డెర్లకు బిజేపి పార్టీ ఒక సీట్ అయినా కేటాయించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు రాయల రమణ కోరారు. రాష్టంలో వడ్డెరలకు అనువైన సీటు సూర్యాపేట జిల్లాలోని కోదడ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ ఒక సీట్ అయినా కేటాయించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు రాయల రమణ కోరారు. రాష్టంలో వడ్డెరలకు అనువైన సీటు సూర్యాపేట జిల్లాలోని కోదాడ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ వడెరలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్టంలో ఒక నియోజకవర్గ కేటాయిస్తే వడ్డెర ప్రజలందరూ బిజేపి పార్టీకి రుణపడి గంప గుప్తాగా బిజెపి పార్టీకి ఓట్లు వేస్తాము ఆ ఒక్క సీటుతో ఈ రాష్టంలో ఉన్న 30 లక్షల మంది వడ్డెర ప్రజలు బిజెపి పార్టీగా అనుకూలంగా ఓట్లు వేస్తారని తెలిపారు. బీసీల రాజ్యంలో వడ్డెర్లకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు.




## బిఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నేత సూరయ్య



**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి గ్రామంకు చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రేపాకుల సూరయ్య మంగళవారం ఖమ్మం సాయినగర్ క్యాంప్ కార్యాలయం నందు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రేపాకుల సూరయ్యకు బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల కాంగ్రేస్ నాయకులు ఎస్‌కే.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు గడ్డమీద పుట్టాను... మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించండి: కందాళ

**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**
పాలేరు గడ్డమీద పుట్టాను.... మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పిండండని పాలేరు ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పాలేరు అభ్యర్ధి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలవగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్ధిగా కందాళ ఉపేందర్‌రెడ్డిని బరిలో నిలపగా మొట్టమొదటిసారిగా తిరుమలాయపాలెం మండలంలోని జగన్నాథపురం కొక్కిరేణి ఎర్రగడ్డ, తిమ్మకపేట, తాళ్ళచెరువు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన మహిళలు కుంకుమ హారతి మహిళల కోలాటం డబ్బుకు వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాన రాష్ట్రంలో పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ





పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపాలని 3వ సారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంతోపాటు గడపగడపకు తిరుగుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపానని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేస్తున్న నాకు కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి నన్ను ఆశీర్వదించాలని ప్రజలకు మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ గడ్డలో పుట్టిన నన్ను కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారిని నమ్మితే మోసపోతారని, వచ్చే వారంతా పదవులను ఆశంచి రాజకీయ లబ్దికోసమేనని పెదలకు సేవల చేసే వారిని గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఎంపీపీ బోడమంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సర్పంచులు దేవరం దేవేందర్‌రెడ్డి, గంట నిర్మల, కృష్ణ, జోగుపర్తి వెంకటేశ్వర్లు, వంచర్ల అలివేలు, మంగ, సత్యనారాయరెడ్డి, ఆలస్యం నాగేశ్వరరావు, గడిపూడి రాజు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగుల భోజనాల కోసం రూ.10వేలు వితరణ



**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి గ్రామంలోని ఉషోదయ డేఅండ్‌రెసిడెన్షియల్ పాఠశాల నందు 1990-1991 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్ధుల బృందం మంగళవారం ఖమ్మంలోని మానసిక వికాస కేంద్రం లోని దివ్యాంగులకు అవసరమైన భోజనాల కొరకు ఆర్ధిక సహయంగా రూ.10వేలు విరాళంను వితరణగా అందచేసి తమ ఔదార్యంను ఘనంగా చాటుకున్నారు. మానసిక వికాస కేంద్రం లోని దివ్యాంగుల పరిస్దితిని చూచి చలించిన పూర్వ విద్యార్ధులు ఈఆర్ధిక సహయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డేఅండ్‌రెసిడెన్షియల్ పాఠశాల పూర్వ విద్యార్ధులు ఉసిరికాయల శ్రీను, రమేష్, సత్యనారాయణరెడ్డి, తెలగొర్ల లింగస్వామి, చల్లగుండ రమేష్, మీరా, మానసిక వికాస కేంద్రం నిర్వాహకురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 75కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కేశపురం గ్రామానికి చెందిన 50సీపీఎం కుటుంబాలు కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో మంగళవారం హస్తం గూటికి చేరారు. సాయి గణేష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ....పొంగులేటి శ్రీనన్న అందరికి అందుబాటులో ఉంటారని, అండగా నిలుస్తారని తెలిపారు. సీపీఎం నుంచి కాంగ్రెష్ చేరిన వారిలో బెజబోయిన రాంబాబు, టికటి నర్సయ్య, రమేష్, ఉప్పయ్య, ప్రేమ్, పవన్, శ్రావన్‌కుమార్, సాయికుమార్, శ్రీను, జమ్ముల రమేస్, సాయిచంద్, బొందయ్య, ముత్తయ్య, మల్సూరు, తోట వెంకన్న, శోభన్, అశోక్, నరేందర్ పాల్గొన్నారు. కూసుమంచి మండలం బోడియాతండాకు చెందిన 25మంది బీఆర్ఎస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. భూక్యా వెంకన్ననాయక్, బోడ వీరూ, బాదావత్ సునీల్, భూక్యా నామాల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు బాదావత్ చిన్ని, హరి కాంగ్రెస్ తీర్ధం పుచ్చుకున్నారు.

## ముచ్చర్ల పైప్‌లైన్ మరమ్మత్తు పనులు

**కామేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీకి సంబంధించిన పైప్‌లైన్ మరమ్మత్తు పనులను జేసీబీ ద్వారా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ మరమ్మత్తు పనులు వలన నీటి సరఫరాకు అంతరాయం జరగడంతో ట్యాంకరన సహాయంతో నీటి సరఫరా చేశారు. అనంతరం అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలకు నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీకి నివాళ్ళులు

**కామేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**
పండితాపురం గ్రామంలో మేకలమల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి మంగదళవారం పూలమాలలు వేసి నివాళుళ్ళర్పించారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత దేశంలో తొలి మహిళా ప్రధానిగా అందర్జాతీయ పరంగా అలీన దేశాల అద్యక్షురాలీగా, దేశంలో ఎన్నో సంస్కారాలు చేపట్టిందని, ముఖ్యంగా బ్యాంకుల జాతీయ కరణ, కార్యక్రమాలు, బడుగు, బలహీన వర్గాల వారికి ముఖ్యంగా దళితులకు భారీ ఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టారని, అలాంటి వ్యక్తి ముష్కరుల చేతిలో దుర్మరణం చెందారిన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల నాగేశ్వరరావు, బానోతు వీరనాగులు, చింతల పెద్ద వెంకయ్య, రాయల నాగశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలతో సంబరాలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
తెలుగుదేశం అధినేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూర్ కావడం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ఆనందోత్సవాలతో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి శ్రేణులు స్వీట్లు పంపిణీ చేసారు. జై తెలుగుదేశం, జై చంద్రబాబునాయుడు, జైజై చంద్రబాబునాయుడు అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, మండల కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, బండారు రాంబాబు, వెంకటేశ్వరరావు, తలశిల రాధాకృష్ణ, కుక్కల ఆనందరావు, ఎస్‌కే.మదార్‌సాహెబ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు ఉంటారా .. అహంకారం వైపు ఉంటారో తేల్చుకోవాలి

**-ఇన్నేళ్లు కనిపించని కాంగ్రెస్ అభ్యర్థి నేడు ఎన్నికలు రాగానే వచ్చేసారు**

**-నేను ఖమ్మం కోసం చేసిన ప్రతి పని మీ ముందే ఉంది**

**-మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 45వ డివిజన్ మామిళ్ళగూడెంలో శాబాసు శ్రీను బ్రదర్స్, అమృతసాయి నిలయం, శవసు బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధికి అహంకారంకి మధ్య జరిగిన పోరులో ప్రజలు ఎటు వైపు నిలబడతారో



తెల్చుకోవాలని, మనకు కావాల్సింది అభివృద్ధి, ఆత్మగౌరం అని అన్నారు. ఇన్నేళ్లు కనిపించని కాంగ్రెస్ అభ్యర్థి నేడు ఎన్నికలు రాగానే వచ్చేశాడని, కేవలం పదవుల కోసం, అధికారం కోసం వచ్చే వారికి తప్పక బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్టని వాళ్ళు నేడు ప్రజలను మోసం చేసేందుకు దర్జాగా తిరుగుతూ నాపై బురద జల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని, గడిచిన ఐదేళ్లలో నేను ఖమ్మం కోసం చేసిన ప్రతి పని మీ ముందే ఉందని, ప్రతి అభివృద్ధి, సంక్షేమం మీ ఇంటికే అందజేసిన వాడిని అని అన్నారు. కానీ కనీసం కంటికి కూడా కనిపించకుండా ఈ ఐదేళ్లు మీరు ఎక్కడ నిద్రపోయారు, ఎక్కడ దాక్కున్నారో అడగండి అన్నారు. ఖమ్మం నగరంలో దంసలాపురం ఆర్ఓబీ, నూతన బస్ స్టాండ్, ఐటీ హబ్, గోళ్ళపాడు ఛానల్ అభివృద్ధి, పార్కులు, రోడ్లు ఇలా అనేక పనులు పూర్తి చేసి ప్రజలకు అందించి నేను, బీఆర్ఎస్ ప్రభుత్వం అని, అసలు ముడుచుకుని మూలకు కూర్చున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇవ్వన్నీ నేను చేశానంటు చెప్పుకుంటూ సిగ్గులేకుండా, దిగజారుడు రాజకీయం చేస్తున్నారని, మీకు కొంచమైన సిగ్గు ఉండాలి కదా, వీళ్ళ తంతు చూస్తుంటే పక్క వాడికి పుట్టిన బిడ్డను తన బిడ్డగా చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి రావడం నిజంగా విచారకరం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, పగడాల నాగరాజు, జక్కుల లక్ష్మయ్య, శీలంశెట్టి వీరభద్రం, వల్లూరి విజయ్, మహేష్, జయంత్, నాగరాజు, పసుపులేటి కవిత, బుడిగెం భద్రమ్మ, ఆకుల చంద్రకళ పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది జనవరికి కేసు వాయిదా

**కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:**

గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తప్పుడు పత్రాలు సమర్పించి మోసం చేశారంటూ జలగం వెంకటరావు తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపద్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు అనర్హత వేటు వేసింది. దీంతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అనర్హత పిటీషన్‌పై సుప్రీంకోర్టులో సుధీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దీంతో ఈ కేసు విషయంలో వచ్చే ఏడాది జనవరి 9వ తేదీకి వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

## 'హస్తం' గూటికి జలగం..?

**కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు జలగం వెంకటరావు తిరిగి సొంత గూటికి చేరబోతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సత్తుపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన ఆయన, ఆ తర్వాత కొత్తగూడెం నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం ఒకే ఒక సీటు గెలుచు కున్న అభ్యర్థిగా జలగం వెంకటరావు ఉన్నారు. ఆ తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో మరలా టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి పార్టీలో ఎలాంటి పదవులు లేకపోయినా పార్టీ నుంచి బయటికి పోకుండా ఉన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో టిక్కెట్ కోసం ఆశించినా కానీ సీటు ఇవ్వకపోవడంతో హస్తం గూటికి చేరబోతున్నారు. ఈ నేపద్యంలో ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే సమక్షంలో చేరబోతున్నట్లు తెలుస్తుండగా రాష్ట్ర ముఖ్య నేతలు సైతం ఢిల్లీ చేరుకున్నట్లు సమాచారం.


